# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 238 | ఆదివారం 24-08-2025 | పేజీలు : 12 | వెల-3


## టీడీపీ 'అధ్యక్ష' పదవికి భారీ పోటీ

రేపు చిత్తూరు రానున్న త్రిసభ్య కమిటీ

ఎమ్మెల్యేలు, చైర్మన్ల నుంచి అభిప్రాయాల సేకరణ

తీవ్ర ప్రయత్నాల్లో ఆశావహులు

2లో

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ అధ్యక్ష పదవికి భారీ పోటీ నెలకొంది. ఈ క్రమంలోనే టీడీపీ అధిషా'నం నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోస్టుతోపాటు కార్యవర్గాన్ని ఎంపిక చేయడానికి త్రీమెన్ కమిటీని నియమించింది. ఇందులో ఆర్అండ్బీ

## 'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు

రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

ఓట్ల చోరీని అడ్డుకుందామని రేవంత్ రెడ్డి పిలుపు

2లో

## అలుగు దుంకుతున్న చెరువులు

2లో



నిండు కుండల్లా 12,701 జలాశయాలు





# ప్రతి పక్షం కాదు.. విష వృక్షం

ఆ భూతాన్ని పాతాళంలోకి దించేశామనుకున్నాం కానీ, ఫేక్ ప్రచారాలతో మళ్లీ పైకొస్తోంది

ఉపేక్షిస్తే రాష్ట్రానికి ప్రమాదకరం.. హత్యలు, దొంగతనాలు చేసేవారంతా వైసీపీలోనే

జగన్‌లాంటి వ్యక్తికి పార్టీ పెట్టే అర్హతే లేదు.. మునిగింది అమరావతి కాదు, వైసీపీనే

భూస్థాపితం కాబోయేది కూడా ఆ పార్టీయే.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో బాబు ధ్వజం

పదేళ్ల పది వైసీపీ కుట్రలను వివరించిన సీఎం.. అందరి ఆలోచనలు మారితేనే స్వరా?ంధ్ర

2019-2024లో వైకుంఠపాళి ఆటలా పైనుంచి కిందకు పడిపోయిన రాష్ట్రం

మళ్లీ మనకు ఆ ఆట వద్దని ముఖ్యమంత్రి పిలుపు.. పెద్దాపురంలో స్వచ్ఛాంధ్ర ర్యాలీ



# సార్లొచ్చారు

16,347 మంది జీవితాల్లో వెలుగులు

రాష్ట్ర చరిత్రలో ఇదే అతిపెద్ద డీఎస్సీ

నాలుగు నెలల్లోనే భర్తీ ప్రక్రియ పూర్తి

నేడు మెరిట్ అభ్యర్థులకు కాల్ లెటర్లు

రేపటినుంచి జిల్లాల్లో సర్టిఫికెట్ల పరిశీలన

ఒక్క పోస్టూ భర్తీ చేయకుండా జగన్ వంచన

2లో

ప్రభుత్వ ఉద్యోగం అనేది ఓ కల. టీచర్ ఉద్యోగం సాధించడమనేది కొన్ని లక్షల మంది నిరుద్యోగుల జీవితాశయం. అలాంటి వారి లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. విభజిత రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి ఒకేసారి 16,347 మంది జీవితాల్లో వెలుగులు నింపింది. సీఎం చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారు. ఎలాంటి న్యాయ వివాదాలకూ తావులేకుండా పరీక్షలు, ఫలితాల ప్రక్రియను పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం ఆదివారం మెరిట్ అభ్యర్థులకు కాల్ లెటర్లు అందిస్తోంది. గత డీఎస్సీలు అంటే వివాదాలే గుర్తుకొస్తాయి. నోటిఫికేషన్లు జారీ అయినా రకరకాల వివాదాలతో అడుగడుగునా బ్రేకులు పడేవి. ఇక ఆ ప్రక్రియ ఎంతకాలానికి పూర్తవుతుందో ఎవరికీ అంతుపట్టేది కాదు. అలాంటి ఒకేసారి 16,347 పోస్టులు ప్రకటించిన డీఎస్సీని ప్రభుత్వం రికార్డు సమయంలో పూర్తిచేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటించారు. జూన్ 6 నుంచి జూలై 2 వరకు మొత్తం 67 విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 3.12 లక్షల మంది పరీక్షలు రాశారు. మొత్తం ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ



2లో

# బిలియనీర్ చంద్రబాబు

## అత్యంత సంపన్న సీఎంల జాబితాలో అగ్రస్థానం

దేశంలోని అత్యంత సంపన్న ముఖ్యమంత్రుల జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు అగ్రస్థానంలో నిలిచారు. ఆయనకు రూ.931 కోట్లకుపైగా ఆస్తులు ఉన్నాయి. రూ.332 కోట్లకుపైగా ఆస్తులతో అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండు రెండో స్థానంలో, రూ.51 కోట్ల ఆస్తులతో కరా?టక సీఎం సిద్దరామయ్య మూడో స్థానంలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రూ.15 లక్షలకుపైగా ఆస్తితో ఈ జాబితాలో చివరిస్థానంలో నిలిచారు. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రులు ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ రూపొందించిన నివేదిక ఈ విషయాలను వెల్లడించింది. 30 మంది సీఎంల సగటు ఆస్తులు రూ.54.42 కోట్లు. వీరి ఆస్తుల మొత్తం రూ.1,632 కోట్లు. వీరిలో ఇద్దరు మాత్రమే బిలియనీర్లు.

# ఎరుపెక్కిన ఒంగోలు



ఆకర్షణీయంగా కళాకారుల ప్రదర్శనలు

రెడ్ షర్ట్‌లతో వలంటీర్ల క్రమశిక్షణ

నగర ప్రజలను ఆకర్షించిన ర్యాలీ

అగ్రభాగాన నిలిచిన రాష్ట్ర నేతలు

సురవరం మృతితో అగ్రనేత రాజా పర్యటన రద్దు

2లో

మతోన్మాద పార్టీలను నిలువరించేందుకు ఉద్యమించాలని పిలుపు

# శాంతిపై ఎందుకు కరుణ

దేవదాయ శాఖను భ్రష్టు పట్టించినా చర్యలకు ఉన్నతాధికారుల మీనమేషాలు

'కంపల్సరీ రిటైర్మెంట్'కు నోటీసులు జారీ

దీనివల్ల ఒరిగేదేమీ లేదంటున్న సిబ్బంది

మూడు జిల్లాల్లో అక్రమాలన్నీ రుజువు

దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు నిరూపణ

ఏసీ వ్యవహారంలో మెతక ధోరణిపై సందేహాలు

2లో



దేవదాయ శాఖ వివాదాస్పద అసిస్టెంట్ కమిషనర్(ఏసీ) కె. శాంతిపై చర్యలు తీసుకునేందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. శాంతిపై నమోదు చేసిన అన్ని అభియోగాలు దాదాపు నిరూపణ అయ్యాయి. విచారణాధికారిగా ఉన్న రాజమండ్రి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఇచ్చిన నివేదికలో.. 'ఆమె చేయని తప్పు లేద'ని స్పష్టంగా పేర్కొన్నారు. శాఖకు చెందిన సొమ్మును దుర్వినియోగం చేయడం, తాను అవినీతికి పాల్పడడంతో పాటు సిబ్బందిని కూడా

# ప్రతిపక్షం కాదు.. విష వృక్షం

వైసీపీ ప్రతిపక్షం కాదు.. విష వృక్షమని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో మహిళలపై బూతులు, రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే జగన్ పార్టీ అజెండా అంటూ ఆగ్రహించారు. జగన్ పార్టీ నేరపూరిత రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ అనే భూతాన్ని పాతాళంలోకి దించేశాం అని పెట్టుబడిదారులకు ధైర్యం చెప్పామని, కానీ ఫేక్ ప్రచారాలతో అరుంధతి సినిమాలోవదల బొమ్మాళి.. వదల.. తరహాలో మళ్లీ అది పైకి వస్తోందంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో వైసీపీ మునగడం, భూస్థాపితం కావడం ఖాయమన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం జరిగిన స్వరా?ంధ్ర..స్వఛారేంధ్ర కార్యక్రమంలోనూ, అమరావతి ఉండవల్లిలో పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందరరేగా జగన్, వైసీపీ రాజకీయాలపై తీవ్ర స్వరం వినిపించారు. పదేళ్లలో వైసీపీ పది అరాచక అబద్ధాలను పెద్దాపురం సభలో వినిపించారు. తొలుత ఈ పట్టణంలో స్వఛతా ర్యాలీలో పాల్గొని అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో ప్రసగించారు. సూపర్ సిక్స్... సూపర్ హిట్ అయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంత భారీ స్థాయిలో సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ మనకు వైకుంఠపాళీ ఆట వద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..

**సూపర్ సిక్స్...హిట్ కొట్టాం..** "రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమాన్ని సమ ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోంది. మా మూడు పార్టీల ఆలోచన, ఆశయం ఒక్కటే. సంపద స ృష్టించడం, తద్వారా ఆదాయం పెంచడం, తిరిగి ప్రజలకు సంక్షేమం రూపంలో అమలు చేయడం ఎలాగో ప్రభుత్వానికి తెలుసు. కానీ అప్పులు చేసి సంక్షేమం అమలుచేయడం, దోపిడీలకు పాల్పడం గత పాలకుల నైజం. ఏ వ్యక్తి అయితే సంపద స ృష్టిస్తాడో అతడికే సంక్షేమ పథకాలు అమలుచేసే అర్హత ఉంది. ఎన్నికలప్పుడు టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ అమలు చేస్తాం అంటే చాలామంది సాధ్యం కాదన్నారు. కానీ ఇప్పుడు అన్నింటినీ అమలుచేసి చూపించాం. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. ఈ ఆగస్టు నెలనే తీసుకుంటే ఎన్నో పథకాల ద్వారా సంక్షేమ పథకాలు అమలుచేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. నేను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి చెబితే ఎగతాళి చేశారు. కానీ నేడు ఆడబిడ్డలు ఎంచక్కా ఎక్కడకు కావాలంటే అక్కడకు ఉచిత బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. శ్రీశైలం, సింహాచలం, తిరుపతి వెళ్లాలన్నా వెళ్లొచ్చు.."

**మ్యాజిక్ డ్రెయిన్ పట్ల సీఎం ఆసక్తి** పెద్దాపురం పట్టణంలోని పదో వార్డులోని మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలించారు. ఇంకుడు గుంత తరహాలో ఈ డ్రెయిన్ ద్వారా భూగర్ జలాలను పెంచేలా నిర్మించారు. దానిని ఆయన ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం యాక్సిస్ బ్యాంకు 55,686 మంది పారిశుధ్య కార్మికులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించే కార్యక్రమం చంద్రబాబు సమక్షంలో జరిగింది. బాధిత కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయలు, అవుట్‌సోర్సింగ్ అయితే రూ.20 లక్షల వరకూ దీనివల్ల పరిహారం అందుతుంది. ముగ్గురు కుటుంబ సభ్యులకు రూ.15 లక్షల వరకూ బీమా వర్తింపజేస్తారు. ఎడ్యుకేషన్ గ్రాంటు, ఇతర సౌకర్యాలు ఉన్నాయి. అలాగే అక్టోబరు 2న స్వఛారేంధ్ర కార్యక్రమంలో భాగంగా 16 కేటగిరీల కింద అవార్డులు ఇస్తున్నామని సీఎం తెలిపారు. ఉత్తమ మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ, స్కూల్, అంగన్‌వాడీ కేంద్రం, హాస్టల్, మురికివాడ, విలేజి లెవిల్ ఫెడరేషన్, బస్‌స్టేషన్, రైతుబజారు, పరిశ్రమ, ఎన్‌జీవో, శానిటరీ వర్కర్లు.. ఇలా పలు కేటగిరిల్లో అవార్డులు అందిస్తారు.

**నేతల విగ్రహాల్ని అవమానిస్తే సహించబోం**
**కైకలూరు ఘటనపై చంద్రబాబు సీరియస్**

దివంగత నేత వంగవీటి మోహనరంగా విగ్రహంపై ఆగంతుకులు దుశ్చర్యకు పాల్పడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. నేతల విగ్రహాలను అవమానిస్తే సహించబోమని హెచ్చరించారు. శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మోహనరంగా విగ్రహానికి పేడ పూసి కొందరు ఆగంతకులు అవమానించారు. ఈ ఘటనకు పాల్పడినవారిని పట్టుకుని శిక్షించాలని పోలీసు డిపార్టుమెంటును చంద్రబాబు ఆదేశించారు.

**ఫేక్ ప్రచారాలు.. అబద్ధపు రాతలు..**

"గత ఎన్నికల్లో దుర్మార్గులకు ఓటు వేశారు. దీంతో నేర మనస్తత్వం ఉన్నవారు అధికారంలోకి వచ్చారు. నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ వంటి నాయకుడిని చూడలేదు. టీడీపీ, పవన్‌కల్యాణ్, బీజేపీకి సొంతంగా టీవీ లేదు, పేపర్ లేదు. కానీ జగన్‌కు మాత్రం పేపర్, టీవీ ఉన్నాయి. వీటిని తప్పుడు వార్తలు రాసేందుకు, ఫేక్ ప్రసారానికి వాడుతున్నారు. హత్యలు, దొంగతనాలు చేసేవారంతా వైసీపీలోనే ఉన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. తప్పుడు విధానాలే వీరి అజెండా. 2019-2024లో వైకుంఠపాళీ ఆటలా పైనుంచి కిందకు దిగి వచ్చాం. మనకు వైకుంఠపాళీ ఆట వద్దు. అభివ ృద్ధి కావాలి, పేదరికం పోవాలి. అందుకే పీ4 తీసుకువచ్చాం." అని చంద్రబాబు అన్నారు. అనంతరం పీ 4 కింద 50 బంగారు కుటుంబాలను లలిత ఇండస్ట్రీస్, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ అధినేతలు చంద్రబాబు సమక్షంలో దత్తత తీసుకున్నారు.

# బిలియనీర్ చంద్రబాబు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి రూ.30 కోట్ల ఆస్తి, రూ.కోటి అప్పు ఉంది. సంపన్న సీఎంల జాబితాలో ఆయన 7వ స్థానంలో ఉన్నారు. జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకు రూ.55 లక్షలు, కేరళ సీఎం పినరయి విజయన్‌కు రూ.కోటి ఆస్తి ఉన్నట్టు నివేదిక తెలిపింది. ఇక అప్పుల విషయానికి వస్తే పెమా ఖండుకు రూ.180 కోట్లు, సిద్దరామయ్యకు రూ.23 కోట్లు, చంద్రబాబుకు రూ.10 కోట్ల అప్పులు ఉన్నాయి.

**బాబు యాజమాన్య స్ఫూర్తిని వెల్లడించిన నివేదిక** చంద్రబాబు 5 దశాబ్దాలుగా చేసిన రాజకీయ ప్రస్థానం ఒకవైపు అయితే, వ్యాపార రంగంలో ఆయన సాధించిన విజయాలు మరో వైపు. 33 ఏళ్ల క్రితం ఎలాంటి ప్రభుత్వ మద్దతు లేకుండా చంద్రబాబు స్థాపించిన డెయిరీ సంస్థ లో ఆయన కుటుంబ సభ్యుల వాటా మూలంగా ఆయన సంపద పెరిగింది. ఎన్నికలలో పోటీ చేసే సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లలో ఆ వివరాలను పేర్కొన్నారని ఏడీఆర్ తెలిపిం ది. హెరిటేజ్ సంస్థలో జీవిత కాలం వాటాదారులు 1,81,907 వరకు ఉన్నారు. ఈ సంస్థ పూర్తిగా డెయిరీ ఉత్పత్తులతో వ్యాపారం చేస్తోందని, మౌలిక సదుపాయాల వంటి ఎలాంటి క్రోనీ క్యాపిటల్ వ్యాపారం చేయలేదని హెరిటేజ్ ఫుడ్స్ అధికారులు తెలిపారు. ఈ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో స్థానం సంపాదించిన ఎన్నో ఏళ్లకు చంద్రబాబు సీఎం అయ్యారని చెప్పారు. పాల వ్యాపారులకు మార్కెట్ సమస్యలు తీవ్రంగా ఉన్న తరుణంలో ఆయన ఈ వ్యాపారాన్ని చెపట్టారని తెలిపారు. హెరిటేజ్ తన ఉత్పత్తిని 1993లో ప్రారంభించగా, 1994లో ఐపీఓలు విడుదల చేసిందని, 54 రెట్లపైగా వాటాదారులు చేరడంతో దాని వాటాలను బీఎసఈ, ఎన్‌ఎసఈలలో లిస్టింగ్ చేశారన్నారు. తొలి ఏడాదే హెరిటేజ్ ఫుడ్స్ రూ.1.60 కోట్లతో తొలి పాల చిల్లింగ్ యూనిట్‌ను చిత్తూరులో ప్రారంభించిందన్నారు. 1994లో చంద్రబాబు మంత్రిగా బాధ్యతలు చేపట్టాల్సి రావడంతో కంపెనీకి రాజీనామా చేశారని, తర్వాత ఆయన సతీమణి భువనేశ్వరి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం ఆ సంస్థకు ఆమె ఎండీ కాగా, చంద్రబాబు కోడలు, నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. కోవిడ్ తర్వాత అప్పు నుంచి పూర్తిగా బయటపడింది.

**హెరిటేజ్ వాటాలే!**

చంద్రబాబుకు హెరిటేజ్ ఫుడ్స్‌లో ఎలాంటి షేర్లూ లేనప్పటికీ, 1992లో రూ.7,000 పెయిడప్ పెట్టుబడి, రూ.కోటి అధీక ృత పెట్టుబడితో స్థాపించిన ఈ సంస్థలో ఆయన భార్య భువనేశ్వరికి 24.37 శాతం వాటా ఉంది. ఈ వాటాను ఏపీ సీఎం సంపదగా పరిగణించారు. నారా కుటుంబానికి(ప్రమోటర్లు) హెరిటేజ్ ఫుడ్స్‌లో మొత్తం 41.3 శాతం వాటా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ 1995లో రూ.25 కోట్ల నుంచి తాజాగా రూ.4,381 కోట్లకు(శుక్రవారం షేర్ల ముగింపు ధర ప్రకారం) పెరిగింది.

# సార్లొచ్చారు

ఆన్‌లైన్‌లో నిర్వహించింది. టెట్ మార్కుల్లోనూ వివాదాలకు అవకాశం లేకుండా అనేకసార్లు అప్‌డేషన్‌కు అవకాశం కల్పించింది. ఎంపికైనవారి జాబితాలు నేరుగా ప్రకటించాలని భావించినా, అభ్యర్థుల్లో అనుమానాలకు తావివ్వకూడదనే ఉద్దేశంతో శుక్రవారం రాత్రి మెరిట్ జాబితాలు ప్రకటించింది. ఆదివారం అభ్యర్థులకు కాల్ లెటర్లు అందించనుంది. ఈ మొత్తం ప్రక్రియకు 125 రోజులు మాత్రమే పట్టింది. మరో వారం రోజుల్లో భర్తీ ప్రక్రియ కూడా పూర్తికానుంది.

**ఏడేళ్ల తర్వాత మెగా డీఎస్సీ** ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలకు కలిపి ఎక్కువ టీచర్ ఉద్యోగాలు ఉండేవి. రాష్ట్ర విభజన తర్వాత ఆ సంఖ్య పరిమితమైంది. 2014లో టీడీపీ ప్రభుత్వం 9,061 పోస్టులతో డీఎస్సీ ప్రకటించి పూర్తిచేసింది. మళ్లీ 2018లో 7,729 పోస్టులతో డీఎస్సీ ప్రకటించగా ఆ ప్రక్రియ వైసీపీ ప్రభుత్వంలో పూర్తయింది. ఆ తర్వాత జగన్ ప్రభుత్వంలో ఒక్క టీచర్ ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదు. దీంతో ఖాళీలు పెరిగిపోయాయి. దాదాపు ఏడేళ్ల తర్వాత విడుదల చేసిన మెగా డీఎస్సీ కావడంతో అభ్యర్థులు పెద్దఎత్తున పోటీపడ్డారు. ఇంత పెద్ద డీఎస్సీ ఇప్పట్లో ఉండదనే ఆలోచనతో లక్షల మంది పరీక్షలు రాశారు.

**నాడు పోస్టుల హేతుబద్ధీకరణతో మోసం** నిరుద్యోగులను అందులోనూ టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూసిన వారిని గత వైసీపీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీచేస్తానని 2019కు ముందు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ పదేపదే ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చాక జీవో 117 తీసుకొచ్చి పోస్టుల హేతుబద్ధీకరణ చేశారు. టీచర్ ఉద్యోగాలు ఖాళీలే లేవనే కొత్త వాదన తెరపైకి తెచ్చారు. నిరుద్యోగుల నుంచి ఒత్తిడి రావడంతో తప్పని పరిస్థితుల్లో ఎన్నికలకు కొద్ది నెలల ముందు 6,100 పోస్టులతో వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించింది. అది కూడా న్యాయ వివాదాల్లో చిక్కుకుని ఆదిలోనే ఆగిపోయింది. ఆ వెంటనే ఎన్నికలు రావడంతో మొత్తం ప్రక్రియకు బ్రేక్ పడింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దాన్ని రద్దుచేసి జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకొచ్చింది. కొత్తగా మోడల్ ప్రైమరీ పాఠశాలలు ప్రవేశపెట్టి తరగతికి ఒక టీచర్‌ను ఇచ్చింది. ఏకోపాధ్యాయ పాఠశాలలను 13 వేల నుంచి 9,600కు తగ్గించింది. ఈ చర్యల ఫలితంగా వచ్చిన ఖాళీలతో మెగా డీఎస్సీ ప్రకటించి ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసింది.

**ఒక్కో పోస్టుకు ఒక్కరికే పిలుపు** డీఎస్సీలో మెరిట్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన కోసం ఆదివారం కాల్ లెటర్లు అందనున్నాయి. ఏపీడీఎస్సీ వెబ్‌సైట్ అభ్యర్థుల లాగిన్‌లలో పాఠశాల విద్యాశాఖ వీటిని అందుబాటులో ఉంచనుంది. ఒక పోస్టుకు ఒకరు చొప్పున మొత్తం 16,347పోస్టులకు గాను అంతమందినే సర్టిఫికెట్ల పరిశీలనకు పిలుస్తారు. సోమవారం నుంచి సర్టిఫికెట్ల పరిశీలన జిల్లాల్లో ప్రారంభమవుతుంది. ప్రతి 50మంది అభ్యర్థులకు ఒక బ ృందాన్ని కేటాయించారు. రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నారు. సర్టిఫికెట్ల పరిశీలనకు ఎవరైనా హాజరు కాకపోయినా, సరైన సర్టిఫికెట్లు సమర్పించకపోయినా ఆ స్థానాలను ఖాళీగా చూపించి, వాటి భర్తీ కోసం మెరిట్ జాబితాలో తర్వాత నిలిచిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తారు.

**ఆటోడ్రైవర్ కుమార్తె అదుతేం**

**మూడు కేటగిరీల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్** విశాఖ నగర పరిధిలోని చినముషిడివాడకు చెందిన బోకం అనిత మూడు కేటగిరీలలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధించారు. స్కూల్ అసిస్టెంట్ బయాలజీలో 89.71 మార్కులు, టీజీటీ బయాలజీలో 84.95 మార్కులు, సైన్స్‌లో 77.9 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించి సత్తా చాటారు. అనిత భర్త గేదెల స్వామినాయుడు రైల్వేలో ట్రాక్‌మ్యాన్‌గా పనిచేస్తున్నారు. వీరికి మూడున్నరేళ్ల బాబు ఉన్నాడు. అనిత తండ్రి సత్యం ఆటో డ్రైవర్. మొదటి నుంచీ కుమార్తెను చదువులో ప్రోత్సహించారు. సోదరుడు మహేశ్ మర్చెంట్ నేవీలో ఉద్యోగం చేస్తున్నారు. వారందరి సహకారంతోనే మూడు ర్యాంకులు సాధించానని అనిత అన్నారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులో చేరనున్నట్టు తెలిపారు.

**కూలీ బిడ్డ తడాఖా**

**ఐదు పోస్టులకు అర్హత** ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎర్రావారిపాలెం మండలం ఎల్లమంద గ్రామం ఓఎస్ గొల్లపల్లెకు చెందిన వ్యవసాయ కూలీ వెంకటరమణ కుమారుడు శేషాద్రి ఐదు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికయ్యారు. స్కూల్ అసిస్టెంట్ సోషల్, సెకండరీ గ్రేడ్ పోస్టు, టీజీటీ తెలుగు, టీజీటీ సోషల్, ఎస్ఏ తెలుగు పోస్టులకు అర్హత సాధించారు.

# శాంతిపై ఎందుకు కరుణ

ప్రోత్సహించడాన్ని నిర్ధారించుకున్నారు. అంతేకాదు, తన భర్త విషయంలో రికార్డుల్లో ఒకరి పేరు, ప్రెస్‌మీట్‌లో మరొకరి పేరు చెప్పడం, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా మీడియాతో మాట్లాడడాన్ని కూడా నివేదిలో ప్రస్తావించారు. అదేవిధంగా సీసీఏ నిబంధనలు తుంగలోతొక్కడంతో పాటు నైతిక దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్‌టీఆర్ జిల్లాల్లో పనిచేసినప్పుడు ఆమెపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి 20 చార్జ్‌లు పెట్టగా వాటిలో 17 రుజువయ్యాయని తెలిపారు. ఈ నివేదికను పరిశీలిస్తే ఆమెను ప్రభుత్వ ఉద్యోగ నుంచి శాశ్వతంగా తొలగించవచ్చని దేవదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. కానీ, శాంతి విషయంలో ఉన్నతాధికారులు ఇంకా మెతక వైఖరినే ప్రదర్శిస్తున్నారు. కేవలం 'కంపల్సరీ రిటైర్మెంట్'కు మాత్రమే ప్రతిపాదించారు. మరోవైపు విచారణ విషయంలో జాప్యం చేస్తున్నారు. ఏసీ శాంతిని గత ఏడాది జూలై 2న సస్పెండ్ చేసి, అభియోగాలు నమోదు చేశారు. సస్పెండ్ చేసి దాదాపు 15 నెలలు పూర్తయ్యాయి. తాజాగా అధికారులు కంపల్సరీ రిటైర్మెంట్‌కు ప్రతిపాదించారు. ఇంత ఆలస్యం ఎందుకు చేశారన్న విషయంపై ఎలాంటి సమాధానం లేదు. పైగా, కంపల్సరీ రిటైర్మెంట్ పెద్ద శిక్ష కాదన్న అభిప్రాయం కూడా ఉంది. దీని వల్ల ఆమె మళ్లీ అసిస్టెంట్ కమిషనర్ లేదా డిప్యూటీ కమిషనర్‌గా దేవదాయశాఖలోకి వచ్చే అవకాశం ఉందని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. కాబట్టి మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**సహకరించిందెవరు?** అసిస్టెంట్ కమిషనర్‌గా శాంతి విధుల్లో ఉన్నప్పుడు కేవలం 6-సీ ఆలయాలకు సంబంధించిన వ్యవహారాలు మాత్రమే చూడాలి. కానీ, ఆమె 6-బీ, 6-ఏ ఆలయాల వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారు. ఆ ఆలయాల పరిధిలో లీజులు, లైసెన్సుల కొనసాగింపునకు సంబంధించిన ఫైల్స్‌ను దేవదాయ శాఖ ప్రధాన కార్యాలయానికి పంపించారు. ఆ సమయంలో శాఖ ప్రధాన కార్యాలయం అధికారులు.. ఆమె పరిధిని ప్రశ్నించలేదు. పైగా, ఆమె పంపిన ప్రతి ఫైల్‌ను ఆమోదించారు. ఆమె కోరిన విధంగా లీజులు, లైసెన్సులకు అనుమతులిచ్చారు. అప్పట్లో ఆమెకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఆమెకు సహకరించిన అధికారులు, సిబ్బంది విషయంలో ఉన్నతాధికారులు ఎందుకు ద ృష్టి పెట్టడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**కీలక వివాదాలు ఇవీ..** అనకాపల్లి జిల్లా నుంచి 2022, జూన్ 30న బదిలీపై ఏసీ శాంతి ఎన్‌టీఆర్ జిల్లాకు వెళ్లారు. అక్కడ భర్త మదన్ మోహన్‌తో తలెత్తిన వివాదంపై మీడియా ముందుకు వచ్చారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అనేక అంశాలపై బహిరంగంగా మాట్లాడారు. అప్పటి వైసీపీ నేత విజయసాయిరెడ్డిని ఉద్దేశిస్తూ 'ఎప్పుడు ఎలా మాట్లాడాలో మీకు బాగా తెలుసు సార్. మీరు పార్టీకి వెన్నెముక.' అని ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ఒక రాజకీయ నాయకుడిని సమర్థించడం సర్వీస్ నిబంధనలకు విరుద్ధం. మొదటి భర్త మదన్‌మోహన్‌కు విడాకులు ఇచ్చానని, న్యాయవాది సుభాశ్‌ను 2020లో రెండో వివాహం చేసుకున్నానని చెప్పారు. తనకు పుట్టిన మగ బిడ్డకు ఆయనే తండ్రి అని వెల్లడించారు. అయితే మదన్‌తో విడాకులు తీసుకున్నట్టు నిరూపించలేకపోయారు. తన పరిధిలో లేని 6-ఏ, 6-బీ ఆలయాల భూములను వేలం వేయకుండా 11 ఏళ్ల లీజుకు ఇచ్చేశారు. **విజిలెన్స్ నిర్వీర్యం** దేవదాయ శాఖలో విజిలెన్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారు. శాఖలో విజిలెన్స్ బలంగా లేకపోవడంతో విచారణలు ఆలస్యం కావడంతో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. శాంతిపై క్రమశిక్షణ చర్యలకు సంబంధించి నోటీసులు ఇవ్వడానికి 15 నెలల సమయం తీసుకున్నారు.

# టీడీపీ 'అధ్యక్ష' పదవికి భారీ పోటీ

శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి (నంద్యాల), గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (గుంటూరు), లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు (గుంటూరు) ఉన్నారు. వీరు సోమవారం చిత్తూరుకు వచ్చి.. ఎమ్మెల్యే, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. శనివారం సాయంత్రం సీఎం చంద్రబాబు అన్ని జిల్లాల త్రీమెన్ కమిటీ నాయకులతో ఉండవల్లిలోకి క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు.ఎంపిక ఎలా అన్నదానిపై సూచనలిచ్చారు. ఈ సమాచారం జిల్లాలోని ఎమ్మెల్యేలతోపాటు వన్నియకుల క్షత్రియ ఫైనాన్స్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్లు సీఆర్ రాజన్, త్యాగరాజన్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలతకు సమాచారం అందింది.

**పోటీ ఇలా..** ఎన్నికలకు ముందు చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన సీఆర్ రాజన్‌ను చిత్తూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. అంతకుముందు పులివర్తి నాని అధ్యక్షుడిగా ఉండేవారు. ప్రధాన కార్యదర్శిగా బంగారుపాళ్యానికి చెందిన కోదండయాదవ్ కొనసాగుతున్నారు. పార్లమెంటు కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న నేపథ్యంలో అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా పోటీ నెలకొంది. వీరిలో కమ్మ సామాజిక వర్గానికి చెందినవారే అధికంగా ఉండడం విశేషం. పాలసముద్రం మండలానికి చెందిన భీమినేని చిట్టిబాబు గతంలో జీడీనెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పనిచేసి ప్రస్తుతం రాజంపేట అసెంబ్లీ పరిశీలకుడిగా ఉన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్న ఇతను రాజంపేట అసెంబ్లీలోని ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలో కీలకపాత్ర పోషించి, గెలిచిన జడ్పీటీసీతో సీఎం చంద్రబాబును కలిశారు. ఈయన అధ్యక్ష పదవి తనకే అన్న నమ్మకంలో ఉన్నారు. చిత్తూరులోని భాస్కరా హోటల్ యజమాని, బంగారుపాళ్యం మండలానికి చెందిన జయప్రకాష్ నాయుడు కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. డీసీసీబీ చైర్మన్ పదవి కోరి భంగపడిన ఈయన, అధ్యక్ష పదవి కచ్చితంగా కావాల్సిందేనని కోరుతున్నారు.నగరి నియోజకవర్గానికి చెందిన పోతుల విజయ్‌బాబు కూడా అధ్యక్ష పదవి కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. మద్దతుకోసం మంత్రి అచ్చెన్నాయుడితో జిల్లా ఎమ్మెల్యేలకు ఫోన్లు చేయించుకున్నట్లు తెలుస్తోంది. చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వీరపల్లి హేమంబరధరావు టీటీడీ బోర్డు మెంబర్ ఆశించి భంగపడి, ఇప్పుడు అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఈయన తిరుపతిలో పారిశ్రామికవేత్తగా రాణించి ఆర్థికంగా బలపడ్డారు. పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన మహదేవ సందీప్, చిత్తూరు రూరల్ మండలానికి చెందిన చంద్రప్రకాష్, చిత్తూరు నగరానికి చెందిన వసంత్‌కుమార్, ఐరాలకు చెందిన గిరి, తవణంపల్లెకు చెందిన వెంకటేష్.. ఆశిస్తున్నారు. మహదేవ సందీప్ తండ్రి మహదేవనాయుడు గతంలో జిల్లా అధ్యక్షుడిగా, టీటీడీ బోర్డు మెంబర్‌గా చేశారు. వీరంతా కమ్మ సామాజికవర్గానికి చెందినవారే కావడంతో పోటీ తీవ్రంగా ఉంది. మహిళా కోటాలో జీడీ నెల్లూరు నియోజకవర్గానికి చెందిన కార్జాల అరుణ అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. ఈమె ప్రస్తుతం మహిళా విభాగం పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నారు. యువగళం పాదయాత్రలో అక్రమ కేసుల కారణంగా జైలుకు కూడా వెళ్లారు.

**బలిజ కోటా తెరమీదకి..** చిత్తూరు నగరానికి చెందిన కాజూరు బాలాజి.. బలిజ కోటాలో తనకు అధ్యక్ష పదవి కావాలని కోరుతున్నారు. ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు.. చిత్తూరు ఎమ్మెల్యే టికెట్ ఆశావహులు ఆరుగురిని బ ృందంగా చేసి ప్రచారం చేయించిన విషయం తెలిసిందే. అప్పటి ఆశావహుల్లో బాలాజి ఉన్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో చిత్తూరు ప్రజలకు నిత్యావసరాలు, మెడికల్ అవసరాలను పంపిణీ చేసి దగ్గరైన ఈయన బలిజ కోటా తెర ముందు పెట్టి గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు.

**సీనియర్ల కోటాలో..** మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ ఉన్నారు. వీరు ప్రయత్నాలు చేయడం లేదు కానీ, సీనియర్లు అని గౌరవించి అధ్యక్ష పదవి ఇస్తే బాగుంటుందని ఆశిస్తున్నారు.

**సీఆర్ రాజన్‌ను కొనసాగిస్తే...?** అధ్యక్ష పదవి కోసం పోటీ తీవ్రంగా ఉండడంతో అర్హుల్ని ఎంపిక చేస్తారా.. లేదా ఇప్పటికే ఉన్న సీఆర్ రాజన్‌ను కొనసాగిస్తారా.. అనే ఆలోచన కూడా పార్టీ నాయకుల్లో ఉంది. ఒకే సామాజికవర్గానికి చెందినవారు ఎక్కువ మంది ఉండడంతో వారందరినీ పక్కనపెట్టి వన్నియకుల క్షత్రియ వర్గానికి చెందిన రాజన్‌ను కొనసాగించే అవకాశాలున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఆయన్ను కొనసాగించి ప్రధాన కార్యదర్శిని మారుస్తారని చెప్పుకుంటున్నారు. రాజన్‌కు ఇప్పటికే కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు, మరో పదవి ఇవ్వరని చెప్పే సీనియర్లూ ఉన్నారు. ఏదైనా సోమవారం ఓ కొలిక్కి రానుంది. త్రీమెన్ కమిటీ అభిప్రాయలను తీసుకుని సీఎం చంద్రబాబుకు అందిస్తారు.

## 'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించారు. ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలో ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను విడుదల చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీని అడ్డుకుందామని, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతునిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# ఎరుపెక్కిన ఒంగోలు

ఒంగోలులో మూడు రోజులపాటు జరుగుతున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందరరేగా ఆపార్టీ శ్రేణులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించాయి. జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా తరలి వచ్చిన వేలాది మంది శనివారం మధ్యాహ్నానికే నగరానికి చేరుకున్నారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని మునిసిపల్ గ్రౌండ్స్ నుంచి మధ్యాహ్నం మూడున్నర గంటలకు ర్యాలీ ప్రారంభమైంది. కలెక్టరేట్, చర్చి సెంటర్, ట్రంకురోడ్డు, పాత మార్కెట్, బాపూజీ కాంప్లెక్స్, అద్దంకి బస్టాండు, కర్నూలు రోడ్డు కూరగాయాల మార్కెట్ మీదుగా సాగింది. ముందు భాగాన కళాకారుల న ృత్యాలు, 28వ రాష్ట్ర మహాసభలకు సూచికగా 28 మంది యువ కమ్యూనిస్టులు జెండాలు చేబూనగా వందలాది మంది మహిళలు సీపీఐ జెండాలు, ఎర్ర గొడుగులతో వారిని అనుసరించారు. ఆ వెనుక ప్రముఖులు బ్యానర్ పట్టుకొని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామక ృష?, ఇతర ముఖ్య నేతలు రావుల వెంకయ్య, ముప్పాళ్ల నాగేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, జల్లి విల్సన్, జి.ఈశ్వరయ్య, అక్కినేని వనజ, సినీనటుడు మాదాల రవి, జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తదితరులు నడిచారు. వారి వెనుక వివిధ జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది ర్యాలీలో సాగారు. దాదాపు గంటన్నరపాటు సాగిన ర్యాలీ నగరవాసులను విశేషంగా ఆకర్షించింది. ఇటీవల కాలంలో ఈ స్థాయిలో కమ్యూనిస్టులు ర్యాలీ నిర్వహించిన పరిస్థితి లేకపోగా నగర ప్రజల్లో ఇంతమంది కమ్యూనిస్టు కార్యకర్తలు ఉన్నారా? అన్న చర్చ సాగింది. కాగా ర్యాలీ అనంతరం కొత్త మార్కెట్ సమీపంలోని మైదానంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామక ృష? అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు.

**సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళులు** పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గసభ్యులు, అఖిల భారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా పూర్వపు ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మ ృతిచెందడంతో కొంత విషాదంలో ఆ పార్టీశ్రేణులు ఉన్నప్పటికి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బహిరంగ సభలో పాల్గొనాల్సిన సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా పర్యటన మాత్రం రద్దయింది. బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతి?థిగా పాల్గొనాల్సి ఉండగా సురవరం మ ృతితో హైదరాబాద్‌లోనే రాజా ఆగిపోయారు. కాగా సురవరం మ ృతికి బహిరంగ సభావేదికపై నుంచి నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. సురవరం చిత్రపటానికి డాక్టర్ కె.నారాయణ, ఇతర ముఖ్యనేతలు పూలమాలలు వేసి నివాళులర్పించగా సభకు హాజరైన వేలాదిమంది రెడ్ సెల్యూట్ అంటూ నినదించారు. ఆది, సోమవారాల్లో నగర పరిధిలోని ఎస్‌జీవీఎస్ ఫంక్షన్ హాలులో సీపీఐ ప్రతినిధుల సభలు జరగనున్నాయి. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్ నేత ృత్వంలో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఉత్తేజపరిచాయి.

## అలుగు దుంకుతున్న చెరువులు

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో చెరువులు నిండు కుండల్లా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 34,740 చెరువులకు 12,701 చెరువులు అలుగులు పారుతున్నాయి. 10,240 చెరువు లు 75 శాతానికి పైగా నిండగా.. 5,681 చెరువులు 50-75 శాతం.. 3,302 చెరువులు 25-50 నిండాయి. ఆదిలాబాద్‌లో 977 చెరువులకు 556 చెరువులు అలుగు దుంకుతున్నాయి. 399 చెరువులు 75 శాతానికి పైగా నిండా యి. ములుగులో 2,142 చెరువులకు 1,529 చెరువులు పూర్తిగా నిండాయి. 473 చెరువుల్లో 75 శాతానికి పైగా నీరుంది. నల్లగొండలో 1,628 చెరువులకు 613 చెరువుల్లో 25 లోపు నీరు ఉంది. 25-50 లోపు నిల్వ కల చెరువులు 234, 50-75 లోపు 281 చెరువులు, 75-100 లోపు 317 చెరువుల్లో నీటి నిల్వలున్నాయి. 183 చెరువులు అలుగు పారుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట పరిధిలో 1,225 చెరువులకు 8 మాత్రమే 25 లోపు నిల్వలు కలిగి ఉన్నాయి. 16 చెరువుల్లో 25-50 శాతం మధ్య, 110 చెరువుల్లో 50-75 శాతం లోపు, 449 చెరువుల్లో 75-100 శాతం లోపు నీరు ఉంది. 642 చెరువులు అలుగులు పారుతున్నాయి.

# పేద రోగుల మేలుకోరే ముఖ్యమంత్రి చంద్రబాబు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల.** పేద రోగుల మేలుకోరే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను పరిగణమూలోకి తీసుకొని వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తూ పేద రోగులకు భరోసా కల్పిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. నందికొట్కూరు నియోజక వర్గంపాత ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డికి రూ.156652 లక్షలు, నెహ్రూనగర్ కు చెందిన యం. చిన్న లక్ష్మీదేవికి రూ. 75000, వేలు, నందికొట్కూరుకు చెందిన మొల్ల మైమున్నిసాకు రూ. 70000, వేలు, ఆళ్లగడ్డ నియోజకవర్గం కోటకందుకూరుకు చెందిన ఎన్. మహ్మద్ గౌస్ కు రూ. 67,461, వేలు, అదే అసెంబ్లీ ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన గాండ్ల నాగ శేషయ్యకు రూ. 1,62,736 లక్షలు, నంద్యాలకు చెందిన జి. విజయగౌరి భాయ్ కు రూ. 60400,వేలు, శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం అబ్దుల్లాపురంకు చెందిన ఈ. సాయి క్రిస్టమ్మ కు రూ. 58000, లు, పాణ్యం నియోజక వర్గం గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన తెలుగు పెద్ద ఎల్ల నాగరాజుకు రూ.50900 ల చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. సీఎం సహాయ నిధిని మాకు వచ్చేలా క ృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి బాధితులు క ృతజ్ఞతలు తెలిపారు.



# హెల్మెట్ ధరించని వారికి భారీ జరిమానాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు జిల్లావ్యాప్తంగా ద్విచక్ర వాహనదారుల కోసం ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్‌ను నిర్వహించారు. డి.ఎస్.పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ డ్రైవ్‌లో భాగంగా హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు అని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి డ్రైవ్‌లు కొనసాగుతాయని తెలిపారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 07 మందికి 39,000/- ల జరిమాన.

## ఇద్దరికి వారం రోజులు జైలు శిక్ష. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ.

**పల్లె వెలుగు నంద్యాల.** రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం. జావళి ఆలోన్స్ ఐపీఎస్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టుబడిన 09 మందిని విచారించి స్వాధీనం చేసుకున్నారు . పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి గౌరవ నంద్యాల 1%ర్% క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఇద్దరు వ్యక్తులకు వారం రోజులు జైలు శిక్ష వేయడంతో పాటు 07 మందికి 39,000/- జరిమాన విధించడం జరిగింది.

**పట్టుబడిన వ్యక్తుల వివరాలు.**

1) ఎ. హుస్సేనయ్య , వయస్సు 32 సంవత్సరాలు తండ్రి ఎ హుసేనయ్య నారాయణ పల్లె , దువ్వూరు . 2) ఎస్. బాబా ఫక్రుద్దీన్ , వయస్సు 30 సంవత్సరాలు, తండ్రి షేక్షావలి . గుడిపడి గడ్డ, నంద్యాల

పై ఇద్దరికీ వారం రోజులు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించారు.

**జరిమానా కేసులు.** 3) 748/25, ఎస్ టి సి : 1798/25

కె. ప్రేమ్ రాజు తండ్రి కె. సుధాకర్ వయస్సు 23 సంవత్సరాలు, నందికొట్కూరు ( జరిమానా 3,000/- )

4) 821/25, ఎస్ టి సి 1799/25

టి. మోహన్ బాబు, తండ్రి వరప్రసాద్, వయస్సు 54 సంవత్సరాలు , నంద్యాల టౌన్ ( జరిమానా 6,000/ )

5) 822/25, ఎస్ టి సి 1800/25

ఎం. శ్రీనివాసులు తండ్రి ఈశ్వరయ్య, వయస్సు 27 సంవత్సరాలు , పాణ్యం ( జరిమానా 10,000/ )

6)823/25, ఎస్ టి సి 1801/25

ఎం. విజయ్ కుమార్, తండ్రి ఎం. ఓబయ్య, వయస్సు 61 సంవత్సరాలు, నంద్యాల టౌన్ ( జరిమానా 6000/- )

7) 833/25, ఎస్ టి సి 1802/25


ఎస్. ఇబ్రహీం, తండ్రి మస్తాన్ వలి, వయసు 26 సంవత్సరాలు, నంద్యాల టౌన్ ( జరిమానా 4000/- )

8) 835/25, ఎస్ టి సి 1803/25

షాబోలు శంకర్, తండ్రి చిన్న యోహాను, వయసు 49 సంవత్సరాలు, రేగడగూడూరు, వెలుగోడు మండలం ( జరిమానా 6000/- )

9) 837/25, ఎస్ టి సి 1804/25

గుండ్ల ఓబులేసు, తండ్రి జి. నరసింహులు, వయస్సు : 22 సంవత్సరాలు, నారాయణ పల్లి గ్రామం, ప్యాపిలి మండలం ( జరిమాల 4000/- ) మొత్తం తొమ్మిది మందికి నిర్మాణ విధించారు. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ అభినందించినారు. నంద్యాల పట్టణ కేంద్రంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.




# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బుడ్డా

## వెన్నెముక బాధితుడికి లక్షా 50 వేల ఆర్థిక సాయం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 23:** రెండు సంవత్సరాల క్రితం ఓ వెన్నెముక బాధితుడికి మాట ఇచ్చిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామానికి చెందిన ముప్పురి వెంకటరమణ అనే వ్యక్తి పెద్ద దేవలాపురం గ్రామంలో విద్యుత్ స్తంభాల స్తంభాల నెక్కి పనిచేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ స్తంభం పై నుండి క్రిందపడ్డాడు. చికిత్స నిమిత్తం అతనిని నంద్యాలకు తరలించగా బాధితుడికి వెన్నెముక విరిగిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో రమణ ఏ పని చేయక ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యాడు. సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. అప్పట్లో సంత జూటూరు గ్రామానికి ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ముప్పులూరివెంకట రమణ పరిస్థితిని గుర్తించారు. ప్రభుత్వం రాగానే తనకు కచ్చితంగా సాయం చేస్తానని బుడ్డా బాధితుడికి హామీ ఇచ్చాడు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముప్పూరి వెంకటరమణకు సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం మంజూరుకై బుడ్డా సిఫారసు చేశారు. ఈ మేరకు బాధితుడికి లక్ష యాభై వేల రూపాయలు మంజూరయ్యాయి. శనివారం నాడు బాధితుడు రమణకు తన స్వగ్రామమైన వేల్పనూరులో బుడ్డా రాజశేఖర్ రెడ్డి 1,50,000 చెక్కును అందజేశారు. ఎప్పుడో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి బాధితుడు రమణ క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జాయింట్ కార్యదర్శి, సంత జూటూరు సర్పంచ్ ఎలగల రామచంద్రుడు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువనాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'స్వర్ణంద్ర - స్వచ్ఛంద్ర' కార్యక్రమంలో భాగంగా, నగరంలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కె. పార్వతమ్మ, వార్డులోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు. వీరంతా కలిసి కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమ పరిసరాలను శుభ్రం చేసుకున్నారు. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క ృషి చేశారు.

# పేదల పాలిట వరంగా సీఎం సహాయ నిధి

## బైరెడ్డి రాజశేఖరరెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి ద్వారా ఎంతోమందికి భరోసా కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి తక్షణమే సహాయ నిధి మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన పేద రోగులకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు: నందికొట్కూరు నియోజకవర్గం పాత ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డికి రూ. 1,56,652. నెహ్రూనగర్ కు చెందిన చిన్న లక్ష్మీదేవికి రూ. 75,000. నందికొట్కూరుకు చెందిన మొల్ల మైమున్నిసాకు రూ. 70,000. ఆళ్లగడ్డ నియోజకవర్గం కోటకందుకూరుకు చెందిన ఎన్. మహ్మద్ గౌస్ కు రూ. 67,461. అదే నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన గాండ్ల నాగ శేషయ్యకు రూ. 1,62,736 నంద్యాలకు చెందిన జి. విజయగౌరి భాయ్ కు రూ. 60,400. శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం అబ్దుల్లాపురంకు చెందిన ఇ. సాయి క్రిస్టమ్మకు రూ. 58,000. పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన తెలుగు పెద్ద ఎల్ల నాగరాజుకు రూ. 50,900. ఈ సందర్భంగా బాధితులందరూ తమకు ఆర్థిక సహాయం లభించేలా క ృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి క ృతజ్ఞతలు తెలిపారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో 'స్వచ్ఛఆంధ్ర' కార్యక్రమం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)లో 'స్వరా?ంధ్ర - స్వఛే ఆంధ్ర' కార్యక్రమాన్ని 'మాన్‌సూన్ హైజీన్' థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలలో మరియు ఆసుపత్రి సిబ్బందిలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో పరిశుభ్రతపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని శానిటేషన్ మరియు పెస్ట్ కంట్రోల్ సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీల శుభ్రత, నిల్వ ఉన్న నీటి తొలగింపు, మరియు దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో పెస్ట్ కంట్రోల్ సిబ్బంది ద్వారా దోమలు రాకుండా స్ప్రే చేయించారు. ఆసుపత్రి ఆవరణలోని పెయిన్ బ్లాక్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, ఇంచార్జి సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి ఎఆర్ఎంఓ డాక్టర్ సునీల్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎన్ఎం పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో జరుగుతున్న జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాలను శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును, అభ్యర్థుల హాజరు వివరాలను, అలాగే పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, పర్సులు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా నిశితంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే, మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పరీక్షలు వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్‌గా ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, ఎగ్జామినర్లుగా డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ శివబాల, ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు, 14 మంది హెడ్‌నర్సులు, మరియు స్టాఫ్ నర్సులు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఎం ప్రిన్సిపాల్ వినోదిని మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ.




**పల్లె వెలుగు నంద్యాల.** ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి ,ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు అయిన టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో జన్మించి వారాలు చేసుకుంటూ కష్టపడి చదివి ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి కావడం జరిగిందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవడంతో పాటు యోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, రాజనీతిజ్ఞుడిగా, విశేష ప్రతిభాశాలిగా కీర్తి గడించాడు. 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించాడు. కొద్ది కాలంలోనే తెలుగు, తమిళ భాషలలో మంచి ఆదరణ పొందేలా క ృషి చేశాడు. 1928లో మద్రాసులో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని, తుపాకికి ఎదురు నిలిచి, కాల్చుమని సవాలు చేసాడు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఎన్. యుగంధర్ బాబు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 23:** బి.జీ.యు.ఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట చలం, అసెంబ్లీ కన్వీనర్ చల్లా ప్రభాకర్, డివిజన్ కన్వీనర్ పార్కిబండ సందీప్ మరియు ఇతర కమిటీ సభ్యుల సమక్షంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిన్న సమావేశమైంది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా సిహెచ్ సోమేష్ నాయుడు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. బీజీయూఎస్ కమిటీ సభ్యులందరి సమక్షంలో మాజీ డివిజన్ కన్వీనర్ పార్కిబండ సందీప్ బీజీయూఎస్ కన్వీనర్‌గా నియామక పత్రాన్ని సీహెచ్ సోమేశ్ నాయుడుకు అందజేశారు. తక్షణ ప్రభావం చూపుతుంది. కమిటీ సభ్యులు రాఘవరెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, రమేష్‌యాదవ్, మైఫాల్‌రెడ్డి, వెంకటహరి, అల్లూరయ్య, రమాదేవి, జీవీఎన్‌రావు, సంధ్యారెడ్డి, శ్రీధర్, కిషోర్ రాంసాగర్, పుల్లారెడ్డి, రాములు యాదవ్, హ్మలత, రామారావు కె, తదితరులున్నారు.

# నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం



**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**
**ప్రైవేటు సంస్థలకు ఎస్టీపీల నిర్వహణ**
**ఖేలో ఇండియా పనులకు ప్రతిపాదనలు పంపండి**
**గ్రీన్ సిటీ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి**
**ఎస్ఎస్ ట్యాంకు వద్ద 135 ఎకరాల భూమికి సర్వే**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బలమైన పునాదులు వేసేలా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జమ్మిచెట్టు, సంకల్‌బాగ్, ఓల్డ్ పంప్‌హౌజ్‌ల వద్ద ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ఎస్టీపీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 5 మైదానాల్లో క్రీడా సౌకర్యాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా 5 పార్కులను అభివ ృద్ధి చేయడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఓఆర్ఆర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.అదే విధంగా మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అక్కడ నగరపాలక సంస్థకు చెందిన 135 ఎకరాల భూమిని సర్వే చేసి, రక్షణ వలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. మాధవి నగర్ సమీపంలో తాగునీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, మామిదాలపాడులో పారిశు



ద్ధ్య పనులను పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, నరేష్, గంగాధర్, క్రిష?లత, ఏఈలు ప్రవీణ్ కుమార్, వైష?వి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## కాలు పోగొట్టుకున్న బాధితుడికి సాయం



**బండిఆత్మకూరు పల్లెవెలుగు ఆగస్టు 23**: అనారోగ్య కారణంగా కాలు పోగొట్టుకున్న బాధితుడికి శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం కార్యకర్త దూదేకుల కాసిమయ్య అనారోగ్య కారణాల కారణంగా ఒక కాలును తొలగించడం జరిగింది. ఈ కారణంగా కాశీమయ్య ఇబ్బందులను గుర్తించిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ చిట్టిభట్ల భరద్వాజ శర్మ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందించేందుకు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఫారసు చేశారు. ఈ మేరకు మంజూరైన లక్షా 50 వేల రూపాయలు చెక్కును బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరులో బాధితుడు కాశమయ్యకు ఎమ్మెల్యే అందజేశారు. దీనికి సంపూర? సహకారం అందించిన సీనియర్ తెలుగుదేశం నాయకులు భరద్వాజ్ శర్మ, చలమయ్య, బాలుడు,లకు బాధితుడు కాసీమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

**9 మంది బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా** శ్రీశైలం నియోజకవర్గం లో వివిధ అనారోగ్య కారణాల కారణంగా గురి అయిన బాధితులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో 9 మంది బాధితులకు 24 లక్షల 65 వేల రూపాయల తో కూడిన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.

## నాయకల్లులో 'స్వచ్ఛంద్ర' కార్యక్రమం.. పాల్గొన్న గౌరు జనార్దన్ రెడ్డి




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు: తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'స్వరా?ంధ్ర - స్వఛరేంధ్ర' కార్యక్రమంలో భాగంగా, కల్లూరు మండలం నాయకల్లు గ్రామంలో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనాయకులు గౌరు జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి గ్రామంలో పర్యటించి, పరిశుభ్రతా కార్యక్రమాలను పర్యవేక్షించారు. గ్రామంలో చెత్త నుంచి వర్మి కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) ఎలా తయారు చేస్తున్నారో పరిశీలించి, గ్రామస్థులను అభినందించారు. అనంతరం, జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. తమ పరిసరాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యానికి నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశం కోసం అలుపెరుగని యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు: అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా పేర్కొన్నారు. దివంగత ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎదిగారని కొనియాడారు. ఆయన ఆంధ్ర రాజకీయాల్లో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయారని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా, మద్రాసులో జరిగిన సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, నాయకత్వం కారణంగా 'ఆంధ్రకేసరి'గా చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) కృష?మోహన్, ఏఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, ఆర్ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** . ...వేగవంతంగా ఇళ్లను నిర్మిం చుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు..శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో ఉన్న హౌసింగ్ లే ఔట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ జయలక్ష్మి, శివయ్య అనే లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ళు వేగంగా నిర్మించుకోవాలని, అవసరం ఐతే బ్యాంక్ లతో మాట్లాడి రుణాలు ఇప్పించే విధంగా కూడా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు... ఇళ్ల నిర్మాణాల పనులలో పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్, ఎంపిడిఓ లను ఆదేశించారు... లే ఔట్ లో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం కింద రోడ్లు వేయించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్ ను ఆదేశించారు... అదే విధంగా త్రాగు నీటికి సంబంధించిన పైప్ లైన్ ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారిని ఆదేశించారు... అక్కడే ఇళ్ళ నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి వారితో మాట్లాడారు.. ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు కలెక్టర్ వారిని అభినందించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసిల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులు సెల్ ఫోన్లు,టీవీల వాడకాన్ని తగ్గించాలి

### కంటి వైద్యాధికారి జి. కృష్ణ మోహన్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** విద్యార్థులు సెల్ ఫోన్లు,టీవీల వాడకాన్ని తగ్గించాలని జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి. కృష?మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి జి. కృష?మోహన్ రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో 392 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని, 41మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో విద్యార్థిని విద్యార్థుల్లో కంటి దృష్టి లోపంలు విపరీతంగా ఏర్పడుతున్నాయని తెలిపారు. ఆండ్రాయిడ్ సెల్ ఫోన్స్, లాప్ ట్యాబ్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాటి ఉపకరణాలు ,టెలివిజన్ల మొదలైన ఎలక్ట్రానిక్ పరికరాలను అతి దగ్గరగా, తక్కువ వెలుతురులో వీక్షించడం పోషకాహార లోపం మొదలైన వాటి వలన కంటి దృష్టిలోపాలు,వాటి సంబంధించిన కంటి వ్యాధులు ఏర్పడుతున్నాయన్నారు. విద్యార్థులు ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకుంటే కంటి సమస్యలు రావు అన్నారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి హుస్సేన్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజు, ఏఎన్ఎం సరోహణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను సందర్శించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు ఆగస్టు 23 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు పట్టణం టీ.బి కాంప్లెక్స్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించి,సౌకర్యాలు ఎలా ఉన్నాయి,భోజనం బాగా పెడుతున్నారా లేదా,ఆహార నాణ్యతలో లోపం ఏమన్నా ఉందా అని అక్కడ భోజనం చేసే పేదలతో మాట్లాడుతూ ఆహార నాణ్యతలో లోపాలు ఉన్నా,ఇక్కడ భోజనం చేసే పేద వారికి మంచి నీరు అందుబాటులో లేకున్నా,సౌకర్యాలు సరిగా లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులకు,అన్న క్యాంటీన్ సిబ్బందికి హెచ్చరించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే మొదట కేవలం 5 రూపాయలకే పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అక్కడ భోజనం చేసే పేదలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ,మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య ,5 వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర వికలాంగుల మాజీ డైరెక్టర్ సిద్దయ్య,నాయకులు నంద్యాల హరినాథ్ రెడ్డి,రామాంజనేయులు రెడ్డి,బూతురు వెంకట్రామి రెడ్డి,మున్సిపల్ అధికారులు,అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురు నిలిచిన యోధుడు ప్రకాశం పంతులు: షేక్ జిలాని భాష

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి, వారికి ముచ్చెమటలు పట్టించిన ధీరుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష అన్నారు. శనివారం ఆంధ్రకేసరి 153వ జయంతి సందర్భంగా కర్నూలులోని కళా వెంకట్రావ్ భవన్, జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిలాని భాష మాట్లాడుతూ, 1928లో మద్రాసులో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా 'సైమన్ గోబ్యాక్' నినాదంతో హర్తాళ్ నిర్వహించారని గుర్తు చేశారు. ఆందోళనకు భయపడి అగ్ర నాయకులు పట్టణం విడిచి వెళ్లినా, ప్రకాశం పంతులు మాత్రం ఒక్కరే నిలబడి హర్తాళ్ జరిపారని కొనియాడారు. ఆ ఉద్యమంలో ఒక యువకుడు బ్రిటిష్ వారి తుపాకీ గుళ్లకు బలై రోడ్డుపై పడిపోగా, అతని వద్దకు వెళ్తున్న ప్రకాశం పంతులును బ్రిటిష్ సిపాయిలు బెదిరించారని, అందుకు ఆవేశంతో ఆయన తన చొక్కా విప్పి గుండెను చూపిస్తూ, "కాల్చుకోండిరా!" అని ఎదురొడ్డి నిలిచారని తెలిపారు.ఆయన ధైర్యసాహసాలు చూసి బ్రిటిష్ సిపాయిలు వెనక్కి తగ్గారని, ఉద్యమకారుల్లో ధైర్యం రెట్టింపు అయిందని జిలాని భాష పేర్కొన్నారు. ఈ సంఘటనతోనే ప్రకాశం పంతులు పేరు ఆంధ్రకేసరిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయిందని అన్నారు. ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా జిలాని భాష గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర బాబు, ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల అమన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్.సి. బజారన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఇ. లాజరస్, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్. ప్రతాప్, ఎస్సీ సెల్ డబ్ల్యు. సత్యరాజు, కాంగ్రెస్ నాయకులు బి. సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్ భాష, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యా యాత్రతో పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి



**నంద్యాల . ఆగస్ట్ 23 . (పల్లె వెలుగు )**:నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు యూకేజీ, 1వ, 2వ తరగతి విద్యార్థుల కోసం విద్యా యాత్రను నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలో మట్టి బొమ్మలు, విగ్రహాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ %--% "విద్యా యాత్రలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి, కొత్త విషయాలపై ఆసక్తి కలిగిస్తాయి. ముఖ్యంగా మట్టితో తయారు చేసిన బొమ్మలు పర్యావరణానికి మేలు చేస్తాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మలు నీటిని కలుషితం చేస్తాయి. మట్టి విగ్రహాలు ఉపయోగించడం వలన నీటి కాలుష్యం నివారించవచ్చు" అని అన్నారు.అలాగే మేనేజ్‌మెంట్ వారు %--% "మా పాఠశాల ఎల్లప్పుడూ పిల్లలకు పుస్తకాలకతీతంగా ప్రాయోగిక జ్ఞానం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించడంలో ముందుంటుంది" అని పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమం

**ప్రొద్దుటూరు ఆగస్ట్ 23 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు , ఎస్ కె ఎస్ సి డిగ్రీ కాలేజి నందు కడపజిల్లా, ఎస్పీ,మరియు ప్రొద్దుటూరు డిఎస్పీ ఆదేశాలమేరకు,ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ రాజగోపాల్,2 టౌన్ ఎస్సై రాఘవేంద్ర రెడ్డి,మరియు శక్తి టీం సభ్యులు,విద్యార్థినీ, విద్యార్థులకు, శక్తి యాప్ ,100, 112,181,1098,1930 మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, ఈవ్ టీజింగ్,మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు..విద్యార్థినీ, విద్యార్థులచే శక్తి యాప్ డౌన్ లోడ్ చేయించి,ఉపయోగించే విధానాన్ని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయులు ,బోధనేతర సిబ్బంది.పాల్గొన్నారులి



# గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి






## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ...గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..శనివారం స్వరా?ంధ్ర - స్వఛాఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాగలాపురం గ్రామ శివార్ల నుండి సుంకులమ్మ దేవాలయం వరకు "వర్షాకాల పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు..ఈ సందర్ఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వరా?ంధ్ర స్వఛరేంద్ర కార్యక్రమంలో భాగంగా ఆగస్టు మాసంలో"వర్షాకాల పరిశుభ్రత (%వీశీఅంశీశీఅ ఎవస్త్రఱవఅవ%)" థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వర్షాకాలంలో డ్రెయిన్లు, కుంటలు, గుంతలు, అలాగే వాడి పడేసిన టైర్స్ లో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. వీటిని నివారించాల%శీ%టే ఖచ్చితంగా ఎప్పటికప్పుడు నీటిని తొలగించి, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయడం, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ప్రతిరోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ, డ్రైన్స్ క్లీన్ చేసుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశుభ్రతకు సంబంధించి ఎన్ని కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు.. అప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత కు అధికార యంత్రాంగం, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ మీ చుట్టుపక్కల ఇళ్ళు, వీధులన్నీ కూడా శుభ్రంగా ఉండేలా సహకరించాలన్నారు..పారిశుధ్య కార్మికులు ఉదయం పూట రోడ్డు శుభ్రం చేస్తారని, అయితే టీ, కాఫీలు తాగి ఎక్కడ అంటే అక్కడ కప్ లు పడి వేయడం ద్వారా మరల చెత్త చెదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయన్నారు. అందు వల్ల ప్రజలు వీధుల్లో చెత్తను డస్ట్ బిన్ లలో వేయాలన్నారు..అలాగే ఇళ్ళలో కూడా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని, చెత్తను అందులో వేసి, పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు..ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, పంచాయితీ కార్యదర్శులు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ లో నాగులాపురం గ్రామ పంచాయతీ 80 శాతం ప్రజల నుండి సానుకూల స్పందన పొందినందుకు కలెక్టర్ పంచాయతీ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు.. ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు... గ్రామంలో ఎక్కడైనా సిసి రోడ్లు లేకపోతే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, స్ట్రీట్ లైట్స్ ఎక్కడైనా లేకుంటే వేయించాలని, త్రాగునీటి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించాలని, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు... కలెక్టర్ తొలుత జెడ్పీహెచ్ఎస్, పెంచికలపాడు విద్యార్థులకు శుభ్రత ఏ విధంగా పాటించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు.. కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు... కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# దేశ భవిష్యత్తు నిర్మాతలు విద్యార్థులే...

**కడప ఇన్చార్జ్ ఆగస్టు 23 పల్లె వెలుగు** దేశ భవిష్యత్తు నిర్మాతలు విద్యార్థులే అని, ఉన్నత లక్ష్యాలతో చదివి దేశ అభివృద్ధి లో ప్రధాన భూమిక పోషించాలని, సమాజన్ని పిడించే సమస్యలపై ప్రశ్నించాలని యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈశ్వరెడ్డి, ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల జోగిరామిరెడ్డి అన్నారు. శనివారం కడపలోని ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరిగాయి, ఈ సమావేశంలో "ప్రస్తుత సమాజం - విద్యార్థుల పాత్ర" అనే అంశం పై సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు అధ్యక్షత వహించగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచం సాంకేతిక రంగంలో కొత్త విప్లం జరుగుతుందని, దీంట్లో భాగంగా మన దేశం సాంకేతిక రంగంలో ముందుండాలంటే విద్యార్థులే కీలకం అని అన్నారు. విద్యార్థులు మీ లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉన్నత స్థాయికి వెళ్లేందుకు విద్యార్థులకు అనేకమైన అవకాశాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా ప్రస్తుత సమావేశంలో విద్యార్థులను తప్పుడు మార్గల్లో వెళ్లేందుకు అనేక చెడు ప్రభావాలు అనేకం ఉన్నాయని, వాటిని అధిగమించాలన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్, అశ్లీలత అనేవి యువతను పెడదోవ పట్టేట్లు చేస్తున్నాయని వాటి జోలికి వెళ్లొద్దన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుండి దేశానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చే విధంగా ఉండాలని వారు అన్నారు...




విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులు ఉద్యమించాలి...

**ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలల్లో ఆర్ఎస్ఎఫ్ ప్లీనరీ సందర్భంగా జెండా ఆవిష్కరణ...**

విద్యారంగంలోని సమస్యలపై విద్యార్థులు గళం విప్పుతూ విద్యారంగా పరిరక్షణకు ముందుండి పోరాడాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు విద్యార్థులకు పిలునిచ్చారు. ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సందర్భంగా ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలలో ఓబులేసు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రం లో విద్యారంగం చాలా నిర్లక్ష్యనికి గురవుతుందని, ప్రతి యేటా బడ్జెట్ లో అతి తక్కువ నిధులు కేటాయించడం వలన పాఠశాల నుండి ఉన్నత విద్య వరకు వెనకబడి ఉందని, కార్పొరేట్ శక్తులు విద్య లోకి ప్రవేశహించడం తో వ్యాపారం గా విద్య మారిందన్నారు... ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు, అదేవిధంగా ఏంబిఏ, ఏసిఏ,ఏంఎస్సి, ఏంఏ లాంటి కోర్స్ లను విద్యార్థులు చదువుకోకుండా జిఓ.77 తెచ్చి ఉన్నత విద్యకు దూరం చేస్తుందాన్నారు.. ఈ జిఓ రద్దు చేయాలనీ పోరాడాలన్నారు... విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం ముందుండి పోరాడాలని పిలుపించ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ యస్ యఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సాయి, శివ నాయకులు అభిషేక్, అనిల్, మహేష్, శంకర్, గణేష్, వంశీ, మమత, ప్రణతి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రానున్న వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకోసం నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నిబంధనలు పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు, ఊరేగింపులు నిర్వహించేవారు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ల్లప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా %ష్ట్రజూం://స్త్రుఱఅవంష్ట్రబ్యఱజ.అవ్% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకుని స్థానిక పోలీసుల నుండి అనుమతులు పొందవచ్చని ఎస్పీ సూచించారు. ఈ ప్రక్రియ సులభంగా ఉంటుందని, దీని ద్వారా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనంకు సంబంధించిన అనుమతులు పొందవచ్చని పేర్కొన్నారు.

**ముఖ్యమైన నిబంధనలు మరియు జాగ్రత్తలు:** దరఖాస్తు విధానం: నిర్వాహకులు ఒక కమిటీగా ఏర్పడి, వెబ్సైట్లో '%చీవష ూజూజూశ్రీఱఎష్ఱశీఅ%'పై క్లిక్ చేసి, మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీ వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు ఫారంను పూరించాలి. ఇందులో కమిటీ సభ్యుల వివరాలు, మండపం స్థలం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, సమయం వంటి వివరాలు నమోదు చేయాలి.



అనుమతి పత్రం: దరఖాస్తు సమర్పణ తర్వాత, సంబంధిత పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు. నిర్వాహకులు వెబ్సైట్లో తమ దరఖాస్తు స్థితిని తనిఖీ చేసి, నిబంధనలతో కూడిన %చీూజ (చీశీ ూఎఎవష్ఱశీఅ జవతీఅటఱఎష్ఱవ%) మరియు క్యూఆర్ కోడ్ను డౌన్లోడ్ చేసుకోవాలి. దీనిని ప్రింట్ తీసి, మండపం వద్ద ప్రదర్శించాలి మండపాల వద్ద జాగ్రత్తలు: విగ్రహాల వద్ద తప్పనిసరిగా ఒకరిని కాపలాగా ఉంచాలి. తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది. వర్షం వచ్చినప్పుడు షార్ట్ సర్క్యూట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సౌండ్ సిస్టం: మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టంలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు.నిమజ్జనం ఊరేగింపు: నిమజ్జనం ఊరేగింపులలో అల్లర్లు, ఘర్షణలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా నిర్వాహకులదే. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులను ఊరేగింపులకు దూరంగా ఉంచాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎటువంటి కుల, మత, రాజకీయ ఘర్షణలకు తావు లేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# కడప రిమ్స్ ఆసుపత్రిలో మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం



**కడప ఇంచార్జ్ ఆగస్టు 23 పల్లె వెలుగు** కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు కడప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిర్మించబడిన మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొని ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ %--% ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభం కావడం వల్ల ప్రజలకు మరింత నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కడప జిల్లాలో వైద్యరంగాన్ని మరింత అభివృద్ధి చేసి, సాధారణ ప్రజలకు సులభంగా వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అపోలో ఫార్మసీ లపై చర్యలు తీసుకోవాలి

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.




**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 23** అపోలో ఫార్మసీ పేరిట రోడ్ల పక్కన రక్త పరీక్షలు చేయడాన్ని రోడ్డుపై మెడికల్ షాపు ఉత్పత్తులను అమ్మడాన్ని నిషేధించాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరపున వైద్యాధికారులను డిమాండ్ చేస్తున్నాము.ఈ రోజు ఆదోని పట్టణంలోని ఎం ఐ జి కాలనీ పార్కు కాలువ పక్కన క ఒక వ్యక్తి అపోలో ఫార్మసీ కోటు వేసుకొని కొందరికి రక్త పరీక్షలు చేయడం ప్రశ్నించగా, అక్కడున్నవారు ఇక్కడ ఇలా చాలా రోజులుగా రక్త పరీక్షలు చేశాడని చెప్పారు .దానికి నేను ప్రశ్నించగా అతడు జవాబు చెప్పలేదు. కావున ప్రభుత్వ వైద్య అధికారులు అపోలో పై చర్యలు తీసుకోవాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నాం. ఇలా రోడ్ల పక్కన రక్త పరీక్ష చేయడం నేరం. రక్త పరీక్ష అనేది పరిశుభ్రమైన వాతావరణంలో చేయాలి గాని ఇలా కాలువల పక్కన కాదు అని మనవి చేసుకుంటున్నాను. ఇలాగే జరిగితే మరి రక్త పరీక్ష చేసుకున్న వారికి ఏదైనా అనారోగ్యం సంభవిస్తే దీనికి బాధ్యత ఎవరు అని వైద్యాధికారులను ప్రశ్నిస్తున్నాము.అదేవిధంగా ఆపోలో ఫార్మసీ తన షాపు ముందు మెడికల్ షాప్ లోని ఉత్పత్తులను అమ్మడాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇలా రోడ్లపై దుమ్ము దూళిలో ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు అమ్మడం ఎంతవరకు సమంజసమని వైద్యాధికారులను ప్రశ్నిస్తున్నాము. కాబట్టి అపోలో ఫార్మసీ పేరిట జరుగుతున్న ఈ అనారోగ్యకర వ్యాపార సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని మరొక్కసారి డిమాండ్ చేస్తున్నాము.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మితే చర్యలు తప్పవు.**

**శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్ప్రైజెస్ మరియు ఆదిత్య ట్రేడర్స్ దుకాణాల పై ఆకస్మిక తనిఖీ. ఆదోని తహసిల్దార్ ఎం.ఏ రమేష్.**



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 23** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు ఆదోనిలోని శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్ ప్రైజెస్ మరియు ఆదిత్య ట్రేడర్స్ ప్రైవేటు ఎరువుల దుకాణాలలో యూరియా విక్రయాలు మరియు పంపిణీపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీని ఆదోని మండల తహసిల్దార్ ఎం.ఏ. రమేష్ నిర్వహించారు.ఈ సందఠరేగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులకు యూరియాను ఎటువంటి లింకులు లేకుండా ఇవ్వాలని, ప్రతి రైతుకు భూ విస్తీర?ం ఆధారంగా గరిష్టంగా మూడు బస్తాల వరకు మాత్రమే ఇవ్వాలని,రైతు సోదరులు యూరియా పొందడానికి తప్పనిసరిగా పట్టాదారు పాసుబుక్ మరియు ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు.అలాగే, ప్రైవేటు ఎరువుల యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మకూడదని తహసిల్దార్ స్పష్టంగా హెచ్చరించారు.ఈ తనిఖీలో తహసిల్దార్ తో పాటు మండల వ్యవసాయ అధికారి బీ.వి.జీ.సుధాకర్,వ్యవసాయ విస్తరణ అధికారి పి.సతీష్ పాల్గొన్నారు.



# వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

## ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ప్రతిష్టించి, ఉత్సవాలు నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది పోలీస్స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..వినాయక ఉత్సవ కమిటీ వారు సింగిల్ విండో సిస్టం ద్వారా వెబ్సైట్లోకి వెళ్లి తమ మొబైల్ నంబరుతో ఓటిపి ద్వారా లాగిన్ అయి అప్లికేషన్ సబ్మిట్ చేయాలన్నారు. పోలీసులు వెరిఫై చేసిన తరువాత క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసి మండపం వద్ద అతికించాలని తెలిపారు. కనీసం ఐదు మంది సభ్యులతో కమిటీ ఏర్పడి, వారి గుర్తింపు కార్డులు నకలులు పోలీసులకు చూపించి అనుమతి పొందాలన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని మండపాలలో ఇసుక, నీటి బిందెలు సిద్ధంగా ఉంచాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం రోజుల సంఖ్య, నిమజ్జనం తేది, సమయం,మార్గం వివరాలు తప్పనిసరి తెలియజేయాలన్నారు వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా, నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే, లౌడ్ స్పీకర్లను వినియోగించుకోవాలన్నారు. ఊరేగింపుల్లో డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు మండపం వద్ద ఎటువంటి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రారంభం నుండి నిమజ్జనం సమయం వరకు, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ సూచనలు తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

# స్వచ్ఛత యజ్ఞంతో ఆరోగ్యమైన సమాజానికి పునాది





**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత**

**నగరాన్ని ప్రజల సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**

**ఆరు సూత్రాలతో 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగర ప్రజలు స్వఛతేను యజ్ఞంగా భావిస్తేనే ఆరోగ్యమైన సమాజానికి బలమైన పునాదులు పడతాయని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. శనివారం డాక్టర్స్ కాలనీ పార్కులో 'స్వఛారేధ్ర - స్వరా?ంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, పరిసరాల పరిశుభ్రతకు అంతే ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. స్వఛతేలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పౌరులు, స్వఛరేద సంస్థలు కలిసి రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం ఒక్కో అంశంపై 'స్వఛారేధ్ర - స్వరా?ంధ్ర' కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. ఈ సారి 'మాన్సూన్ హైజీన్' అంశంపై అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్ పాటించడం, ఇళ్లలో శుభ్రత పాటించడం, వ్యాధుల నివారణ, సమాజంలో పరిశుభ్రత, భాగస్వామ్యం, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడం, కాలువలను శుభ్రపరచడం, నీరు నిల్వ కాకుండా చూడడం వంటి అంశాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించాలని కమిషనర్ ఆశా వర్కర్లను ఆదేశించారు. అలాగే అక్కడ ఉన్న ప్రజలు, ఉద్యోగులచే 'స్వరా?ంధ్ర ప్రతిజ్ఞ' చేయించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, ఎంఈ మనోహర్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డీఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు రఫీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాకు కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి గారి అనుబంధం మరవలేనిది.

## ఉమ్మడి కర్నూలు జిల్లాల ఉద్యమాల మార్గదర్శి. కామ్రేడ్ సురవరం.సుధాకర్ రెడ్డి స్ఫూర్తి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నిస్వార్థపరుడు జీవిత కాలం పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం నిర్వహించి కార్మిక కర్షకుల రైతాంగ హక్కుల కోసం ఎర్రజెండ అజెండాగా ఎన్నుకుని ఎర్రజెండాతో మరణం పొందిన సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫక ృద్దీన్.కొనియాడారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమంతో నాంది పలుకుతూ సిపిఐ ప్రజాసంఘాలను బలోపేతం చేసేందుకు ఎనలేని క ృషి చేసిన నాయకుడని 1994లో డోను నియోజక వర్గంలో కరుడుగట్టిన ముఠా కక్షలకు బలవుతున్న ప్రజానీకానికి నేనున్నానంటూ అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి కి పోటీగా డోన్ నియోజవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి నప్పుడు 30000 ఓట్లు సాధించుకున్న ప్రజా నాయకుడని తన విద్యాభ్యాసం కర్నూల్ నగరంలో ప్రారంభించి సూర్తితో తన ఇద్దరి కుమారులను నంద్యాల పట్టణంలోని పుల్లాజీరావు స్కూల్ నందు విద్యాబాసం కోసం స్కూల్లో చేర్పించడం అనుబంధం మరువ లేదని కొనియాడారు.భారతదేశంలోని లక్షలాది మంది శ్రమజీవుల గొంతుకగా, దోపిడీ లేని సోషలిస్టు సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజల పోరాటాలలో రాటుదేలిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారు (జననం 25 మార్చి 1942) 2012–2019 సారథ్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీని శక్తివంతం కోసం క ృషి చేసిన ప్రధాన కార్యదర్శిగా సంస్థాగత ద ృఢత్వాన్ని విస్త ృత–ఆధారిత సంకీరా?లతో కలిపి, భారతదేశ వామపక్షాలకు నమ్మకమైన ప్రజా స్వరాన్ని అందించారు.

**విప్లవ స్ఫూర్తి యొక్క నిప్పురవ్వలు** కర్నూలులో ఎనిమిదో తరగతి విద్యార్థిగా కూడా, యువ సుధాకర్ బ్లాక్‌బోర్డులు మరియు సుద్ద కోసం సమ్మెలో సహవిద్యార్థులకు నాయకత్వం వహించారని – సామూహిక చర్యకు అతని మొదటి ప్రారంభం సమీకరణ పట్ల ఆ తొలి ప్రవ ృత్తి కర్నూల్ నగరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ లా కాలేజీలో మాత్రమే తీవ్రమైంది, అక్కడ అతను విద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారని మరియు క్యాంపస్‌ను ఎర్ర కోటగా మార్చారని.

విద్యార్థులు మరియు యువతకు నాయకత్వం వహిస్తూ

1966లో మరియు మళ్ళీ 1969లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి హాస్టళు , స్కాలర్‌షిప్‌లు మరియు సామాజిక సంక్షేమ చర్యల కోసం 62 రోజుల సమ్మెలను నిర్వహించి దేశవ్యాప్తంగా పర్యటించి వాటిని సాధించడంలో విజయం సాధించారని పోరాటాలలో భాగంగా ఆయన లక్నో మరియు కలకత్తా కేంద్ర జైళ్లలో సహా అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారని

1972 నాటికి ఆయన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అధ్యక్షుడిగా మరియు 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 18 సంవత్సరాల వయస్సులో – 21 సంవత్సరాల నుండి తగ్గింది – భారతీయ యువతకు ఓటు హక్కును పొందడంలో సహాయపడే ప్రచారానికి ముందున్నారని అన్నారు.

**పార్లమెంటేరియన్** నల్గొండ నుండి లోక్‌సభకు రెండుసార్లు ఎన్నికయ్యారని(1998 %డ% 2004), ఆయన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ లేబర్‌కు ఛైర్మన్ అయ్యారని అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత మరియు ప్రైవేట్–పాఠశాల ఉపాధ్యాయులకు గ్రాట్యుటీపై ఆయన చేసిన విప్లవాత్మక సిఫార్సులు కీలక బిల్లుల ఆమోదానికి దారితీశాయని నల్గొండలో ఫ్లోరైడ్ కాలుష్యం, రైతుల ఆత్మహత్యలు, నల్లధనం మరియు 2జి స్కామ్‌పై ఆయన జోక్యం ఆయనను సభలో నైతిక దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల ఆందోళనతో సహా భారీ ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు, ఈ ఆందోళనలో ఆయన పోలీసు కాల్పుల్లో లక్ష్యంగా చేసుకున్నారు, కానీ బుల్లెట్లు ఆయన తలపై నుంచి దూసుకుపోతుండగా బుల్లెట్లు ఆయన తలపైకి దూసుకెళ్లాయని ఈ ఆందోళన భారత రాష్ట్రంపై ప్రపంచ బ్యాంకు తారుమారు నియంత్రణను ఆచరణాత్మకంగా ముగించిందని ఈ సాహసోపేత ఉద్యమంలో ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి (1997–2005), సి పి ఐ గా పనిచేశారు. 2008 నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఆయన తరగతి మరియు కుల పోరాటాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా యువతలో, ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో విద్యార్థి ఉద్యమాలలో వామపక్ష స్థావరాన్ని విస్తరించడంపై ద ృష్టి పెట్టారు.



**సి పి ఐ నాయకత్వం**

మార్చి 2012లో 21వ పార్టీ కాంగ్రెస్‌లో ఎన్నికైన ప్రధాన కార్యదర్శి, పెరుగుతున్న మత రాజకీయాలకు వ్యతిరేకంగా లౌకిక ఉద్యమాలను బలోపేతం చేస్తూ, క్యాడర్ విద్య, సామూహిక సంస్థ విస్తరణ మరియు ఐక్య–వామపక్ష వీధి పోరాటాలను ఆయన నొక్కి చెప్పారని తెలిపారు. ఆయన పర్యవేక్షణలో పార్టీ సభ్యత్వం మరియు మహిళా–యువత విభాగాలు 1990ల నుండి అత్యంత వేగవంతమైన వ ృద్ధిని నమోదు చేశాయని తెలిపారు. భారతదేశ త్రివర? పతాకాన్ని – మరియు ఎర్ర జెండాను – 40 కి పైగా దేశాలకు తీసుకెళ్లి, యు ఎస్ ఎస్ ఆర్ నుండి మంగోలియా వరకు విద్యార్థి కాంగ్రెస్‌లతో ప్రారంభించి, యు ఎస్ ఎ %డ% ఇటలీ నుండి వియత్నాం %డ% జపాన్ వరకు ప్రపంచవ్యాప్తంగా సోదర పార్టీలలో పాల్గొనడం ద్వారా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారని ఈ మార్పిడులు సి పి ఐ యొక్క అంతర్జాతీయ సహకారాన్ని మెరుగు పరుస్తూస్వదేశంలో దాని వ్యూహాన్ని పదును పెట్టడం జరిగిందని కలం మరియు పోడియంతెలుగు, హిందీ మరియు ఆంగ్ల భాషలలో అయస్కాంత వక్త అయిన ఆయన విస్త ృతంగా – వ్యాసాలు, కరపత్రాలు, వ్యాసాలు మరియు సామాన్య పాఠకులకు మరియు ప్రచారకర్తలకు సమకాలీన మార్క్సిజాన్ని డీకోడ్ చేసే పుస్తకాలు. ఆయన ప్రసంగాలు స్పష్టత, సానుభూతి మరియు సైద్ధాంతిక విశ్వాసంలో మాస్టర్‌క్లాస్‌లుగా మిగిలి ఇది ఒక తరం నిర్వాహకులకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర దుఃఖంతో సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మానుండిఎలాతప్పించుకుంటారో చూస్తాం, వీధి శునకాలు

## మోటార్ బైక్ పై వస్తున్న వ్యక్తి కోసం రోడ్డుపై మాటు వేసిన వీధి శునకాలు

దొర్నిపాడు ఆగస్టు 23 పల్లె వెలుగు న్యూస్ వాహనదారులు ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురవుతుంటారు ఇక్కడ ప్రధాన రోడ్డుపై వాహనదారులను ప్రమాదాలకు గురి చేయడానికె అన్నట్లుగా రోడ్డుపై గుంపులు గుంపులుగా వీధి శునకాలు మాటువేసి మా నుండి ఎలా తప్పించుకుంటావో చూస్తాం అన్నట్లు నడిరోడ్డుపై నిలబడ్డాయి ఈ ద ృశ్యం మండల కేంద్రమైన దొర్నిపాడుపోలీస్ స్టేషన్కు కూత వేటుదూరంలో రోడ్డుపై అడ్డంగా నిలబడి మనసులను గాయపరచడానికి వీధి శునకాలు సిద్ధంగా ఉన్నాయి ,ప్రతిరోజు ఏదో ఒకచోట ఏదో ఒక గ్రామంలో వీధి శునకాల బారిన చిన్నారులు, పెద్దలు ,మేకలు, ఆవు దూడలను సైతం వదలకుండా కరచి గాయపరిచిన సందరాలు ఎన్నో గలవు, రాత్రిపూట అరుస్తూ బైకుల వెంట పడడమే కాకుండా భారీ వాహనాలను సైతం వెంటాడుతున్నాయి, దీంతో రాత్రివేళలో బైకులపై భార్యా పిల్లలను ఎక్కించుకొని ప్రయాణాలు చేయాలంటేనే ప్రాణాలు చేతిలో పెట్టుకుని ప్రయాణాలు చేస్తున్నారు, పగలు గ్రామాల్లో ఉన్న వారిని గాయపరుస్తూ రాత్రి అయిందంటే రోడ్లపై ఉండి వాహనదారులను ప్రమాదాలకు గురిచేస్తున్న ఊరశునకాల పైఅధికారులు చర్యలు తీసుకోకపోతే ఎందరో చిన్నారులు కుక్కల కాట్లకు గురికాక తప్పదు అంటున్నారు ప్రజలు జంతు ప్రేమికులకు చెందిన చిన్నారు లుకుక్కకాటులకు గురై మరణించిన సందరాలేు ఉంటే వారికి తెలుస్తుంది తోటి వారి కన్నీటి బాధలు అంటే ఏమిటో జంతువులను ప్రేమించడం తప్పు కాదు ప్రమాదకరమైనఇలాంటి శునకాలను ఏమి చేయాలో మీరే ఆలోచించుకోండి



# స్వతంత్ర సమరయోధులు భారత ఉప ప్రధాని దళితుల ఆశాజ్యోతి శ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

## కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి పందికోన ఈరన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు23 దళిత బహుజనల ఆశాజ్యోతి అణాగారిన వర్గాల హక్కుల పరిరక్షకులు రాజకీయాలలో ఓటమి లేని నాయకులు స్వతంత్ర సమరయోధులు మాజీ భారత ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ . ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు బాబు జగ్జీవన్ రామ్ లక్ష్యాలను ఆశయాలను నెరవేర్చడంలో ముందున్నారు అందుకు నిదర్శనం దళితుల అభ్యున్నతి కోసం గత తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో బాబు 27 సంక్షేమ పథకాలను దళితుల కోసం ప్రవేశపెట్టడం జరిగింది. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు మరియు దళితజాతి ముద్దుబిడ్డ డాక్టర్ బివి జయానాగేశ్వర్ రెడ్డి తన ప్రభుత్వ హయాంలో దళితుల అభ్యున్నతి కోసం సంక్షేమం కోసం ఆ మహనీయుడు అయిన బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు గుర్తుగా ఇలాంటి మహనీయుడిని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని. అప్పటి ఎమ్మిగనూరు స్పెషల్ కమిషనర్ జంబున్నగారు మున్సిపల్ లో తీర్మానం బిల్లు 153/2012, 5-10-2012 తేదీన బిల్లు ఆమోదించడం జరిగింది. కాబట్టి ఆ మహనీయుడిని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎమ్మిగనూరు పట్టణా దళిత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని.పందికోన ఈరన్న ఆధ్వర్యంలో రవి ,గిడ్డయ్య ,శాంతి రాజు ఎమ్మిగనూరు పురపాలక సంఘం రెవిన్యూ అధికారి అస్లాం కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.అదేవిధంగా ఎమ్మిగనూరు పట్టణా దళిత జాతి తరపున విజ్ఞప్తి చేసుకుంటున్నాము.

# దళితుల సంక్షేమం పట్టని పాలకుల వైఖరిని ఎండగడదాం

## కెవిపిఎస్ నాయకులు పిలుపు




ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 23 దళితుల సంక్షేమం పట్టని పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాక ృష?, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ దేవ సహాయం, ఎండి ఆనంద్ బాబు, ఉపాధ్యక్షులు బి కరుణాకర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దేవ సహాయం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకులు మారిన దళితుల పరిస్థితులు మారడం లేదన్నారు. ప్రగల్బాలు పలుకుతూ ముందుకు వచ్చిన కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని పూర్తిగా అటకెక్కించిందన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శించి కార్పొరేషన్ రుణాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, ఒక్క సారిగా ఏడు లక్షల మంది యువకులు దరఖాస్తు చేసుకునే లోపు, రుణాలను చాప చుట్టేసిందన్నారు. దళితపేటలన్నీ సమస్యలకు నిలయాలుగా మారాయని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013 క్రింద నిధులను కేటాయించి, వాటిని దళిత పేటల దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలకు ఖర్చు చేయడంలోనూ విఫలమైందన్నారు. దళితులపై రోజువారిగా దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్న పట్టనట్లు చోద్యం చూస్తుందన్నారు. దళిత సమస్యలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, జిల్లా సహాయ కార్యదర్శులు బి తిక్కప్ప, చిన్న మారయ్య, తిమ్మన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ హనుమంతు, జి అంజి, నాగరాజు, అంతోని, గుంటేప్ప, చిన్నప్ప పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

## మండల అధ్యక్షులు కాసిం వలి



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 23 ఎమ్మిగనూర్ శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం ముగతి గ్రామం లో రైతులకు యూరియా పంపిణీ చేసిన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ , మండల కన్వీనర్ కాశీం వలి , నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు గోపాల్ , భార్గవ్ యాదవ్ , ఆర్. ఐ రవింద్రనాత్ రెడ్డి ,అగ్రికల్చర్ ఆఫీసర్, రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ రెడ్డి , సత్య రెడ్డి , నాగలదిన్నె రవి గౌడ్ , మహమ్మద్ గౌస్ , రైతులు పాల్గొన్నారు

# రహదారులపై ఆక్రమణల తొలగింపు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

## ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అడ్డంకులపై ప్రత్యేక డ్రైవ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న తోపుడు బండ్లు, హోర్డింగులు, బోర్డులు, స్టాల్స్, వాహనాలను తొలగించేందుకు శనివారం నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నగర వీధుల్లో అనధికారికంగా నిలిపి ఉంచిన తోపుడు బండ్ల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ప్రమాదాల అవకాశం పెరుగుతోందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం, రహదారి భద్రత కోసం ఈ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న తోపుడు బండ్లు, అనధికారిక స్టాళ్లు వెంటనే తొలగించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్నూలును స్వఛరేగా, క్రమబద్ధంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

## స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమము





**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 23** నందవరం మండలం లో గురజాల గ్రామంలో మండల స్థాయి అధికారుల . గ్రామపంచాయతీలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని తద్వారా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆర్థికంగా అభివ ృద్ధి చెందాలని యొక్క సామాజిక పరిస్థితులను ఈ కార్యక్రమము ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలలో 2025 జనవరి నుంచి ప్రతినెల మూడవ శనివారం ఒక్కొక్క అంశానికి ప్రాధాన్యతిస్తూ ఆ అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తూ రావడం జరుగుతుంది. ఈనెల అనగా ఆగస్టు నెలలో మూడవ శనివారం నిర్వహించవలసిన కార్యక్రమము ప్రభుత్వ సెలవు దినము అయినందువల్ల నాలుగవ శనివారం వర్షాకాలంలో పరిశుభ్రత పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రాధాన్యత ఇవ్వడం జరిగినది. ఈ అంశముపై మండల పరిషత్తు అభివ ృద్ధి అధికారి మాట్లాడుతూ మీరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మీ గ ృహాలు మీ వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంటుందని వీధులలో ఎవరు కూడా ఇంటిలోని మురుగునీరులు రోడ్లపైకి వదలకుండా ప్రతి ఒక్కరూ ఇంటి ముందర మీ సొంత స్థలంలో సోప్ పిట్స్ నిర్మించుకోవాలని అందుకు ప్రభుత్వము 7వేల రూపాయలు ఇస్తుందని, అలా నిర్మించుకోవడం వల్ల వీధులలోకి రోడ్లపైకి నీళ్లు రాకుండా వీధులన్నీ శుభ్రంగా ఉంటాయని తెలియజేశారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని రోడ్లకు ఇరువైపులా మల విసర్జన చేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకు ప్రభుత్వము 15 వేల రూపాయలు ఇస్తుందని తెలియజేశారు. మరుగుదొడ్లు కావలసినవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా తహసిల్దారు మాట్లాడుతూ ఎవరు కూడా ఖాళీ స్థలాలలో చెత్త ప్లాస్టిక్ కవర్స్ బాటిల్స్ వేయకుండా మీ ఇంటికి వచ్చే హరిత రాయబారులకు మాత్రమే ఇవ్వాలని ఆ విధంగా ప్రతి ఒక్కరూ అలా చేసినట్లయితే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని మన గ్రామములో పురాతన కాలం నుంచి శివుని దేవాలయం ఉన్నందువల్ల వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు వస్తుంటారు కాబట్టి పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి వ్యక్తి పై ఉన్నదని తెలియజేశారు. ఉప మండల అభివ ృద్ధి అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము గ్రామాలలో ఉత్పత్తి అయ్యే తడి చెత్తను పొడి చెత్తను మన గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించడానికి హరిత రాయబారులను నియమించడం జరిగింది. మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి మాత్రమే మీరు ఇవ్వాలని మీ ఇంటి పక్క ఖాళీ స్థలంలో కానీ మురుగు కాలువలలో గాని వేయకూడదని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి మాత్రమే తరలించే విధంగా సహకరించగలరని తద్వారా తడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారు చేయడం పొడి చెత్త నుంచి గుజిరికి అమ్మి ఈ రెండిటి ద్వారా వచ్చిన మొత్తమును గ్రామపంచాయతీకి జమ చేయడం జరుగుతుందని అదేవిధంగా మన గ్రామంలో చెత్త సేకరణ ప్రతి ఇంటి నుంచి జరుగుతూ ఉన్నదా లేదా అని విజయవాడ నుంచి ఫోన్లు చేస్తారని ఫోన్లు చేసినప్పుడు చెత్త సేకరణ ప్రతి ఇంటి నుండి జరుగుతున్నట్లు మీరు చెప్పాలని ఆ విధంగా మన గ్రామములో చెత్త సేకరణ జరుగుతున్నట్లు భావించి మన గ్రామము పరిశుభ్రంగా ఉండి నట్లయితే జిల్లా స్థాయిలో లేదా రాష్ట్రస్థాయిలో మన గ్రామానికి అవార్డులు కూడా ఇస్తారని తెలియజేశారు. బిన్ అండ్ బ్యాగు పద్ధతిపై గ్రామసభలో ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజలకు మరింత ఎక్కువ అవగాహన కల్పించడానికి 1000 కుటుంబాలకు ఒక సి ఆర్ పి ని ఒక నెల రోజుల కాల పరిమితి వరకు మహిళ పొదుపు గ్రూపు సభ్యుల నుండినియమిస్తున్నట్లు ఉప మండల పరిషత్తు అభివ ృద్ధి అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రాఘవేంద్ర ఈజీఎస్ ఏపీవో శ్రీనివాసులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాలక ృష? హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు గ్రామ పెద్దలు అమర్నాథ్ రెడ్డి అయ్యప్ప రెడ్డి పరమేష్ దేవరాజు పుల్లయ్య పంచాయతీ కార్యదర్శి రామారావు సచివాలయం సిబ్బంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు ఆర్డబ్ల్యూఎస్ ఎంఆర్పి విక్రమ్ పాల్గొన్నారు.

# గుంటి రంగస్వామిని దర్శించుకున్న బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 23** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , ఎమ్మిగనూరు పట్టణంలోని 28 వ వార్డు వెంకటాపురం లో శ్రావణమాసంలో 4వ శనివారం జరిగే గుంటి రంగస్వామి రథోత్సవంలో పాల్గొని స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయరాజు, కే సునీల్ కుమార్, కోటకొండ నరసింహులు,ముగితి విరుపాక్షి రెడ్డి,మహబూబ్ బేగ్,మధుబాబు,చేనేత మల్లికార్జున,భాస్కర్ రెడ్డి,లతా రెడ్డి,బసిరెడ్డి,మంజునాథ్, నరసింహులు,ఇబ్రహీం,గౌస్, యూసుఫ్, సురేష్ నాయుడు, వెంకటాపురం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాల వ్యాధులకు పరిశుభ్రత ముఖ్యం:

### ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి:







**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల పరిధిలోని ఎర్రగుంట్ల శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వఛరేంద్రా, టిబి ముక్త భారత్ ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అన్నారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ రెండు కార్యక్రమాలు స్వఛతేకు మరియు ప్రరిశుభ్రతకు చాలా ప్రధానమైనవని తెలిపారు ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చు వ్యాధులను అడ్డుకోవా లని, వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇండ్లు మరియు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఈ వ్యాధులను నివారించవ చ్చునని అన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎర్రగుంట్ల ప్రభుత్వ వైద్యురా లు డాక్టర్ కావ్య హాజరై మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చు వ్యాధుల గురించి తెలియజేశారు. వ్యాధులు రాకుండా పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం లో నంద్యాల డివిజన్ టీబి వ్యాధి నివారణ సూపర్వైజర్ శివుడు మాట్లాడుతూ ప్రభు త్వం కల్పిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్వఛరేంద్రా కన్వీనర్ విజయ్ కుమార్, రెడ్ రిబ్బన్ కన్వీనర్ క ృష?మూర్తి, ఆరోగ్య విస్తరణ అది కారి నాగిరెడ్డి, సూపర్వై జర్ శ్రీనివాసులు ఆరగ్య సిబ్బంది అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యం:

### స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం:

### మాజీ జెడ్పిటిసి- టిడిపి- యామ గుర్రప్ప:



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల కేంద్రంలోని స్థానిక రుద్రవరం సెంటర్ నందు స్వర? ఆంధ్ర, స్వఛరేద కార్యక్రమా లకు జిల్లా జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శిరివెళ్ళ గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్ , సర్పంచ్ లక్కాకుల సాలమ్మ ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందఠరే గా మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల అన్నారు. పరిసరాల పరిశుభ్రతోనేప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం పారిశుధ్యం పై జాయింట్ కలెక్టర్ విషు? చరణ్, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు,స్వఛే ఆంధ్ర కార్యక్రమానికి డి.పి.ఓ. లలితా బాయ్ డి. ఎల్.పి.ఓ రాంబాబు,మండల అధికారులు ఇంచార్జి-ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎమ్మార్వో విజయశ్రీ, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ రేటుకు యూరియాను రైతులకు అందజేయాలి

### - అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
### - దువ్వూరులో ఏరువుల దుకాణం తనిఖీలు
### - తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు ఆగస్టు 23 పల్లె వెలుగు** రైతులకు ఎరువుల దుకాణదారులు యూరియా బస్తాలను, అలాగే రసాయనక ఎరువులను ప్రభుత్వం నిర?యించిన రేట్లకు విక్రయించాలని, అలా కాకుండా వారి ఇష్టానుసారంగా అధిక రేట్లకు అమ్మితే దుకాణదారులపై చర్యలు తప్పవని మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరు లొ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రతి రైతుకు అవసరమైన యూరియా బస్తాలను అందజేయాలని, రైతులు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకోవాలని అయన తెలిపారు. అధిక దరులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతుందని, జిల్లా కలెక్టర్ యూరియా మీద చాలా సీరియస్ గా ఉన్నారని ఆయన తెలిపారు. దుకాణదారులు రిజిస్టర్లలో రైతులకు అందిస్తున్న బస్తాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. దువ్వూరులో యూరియా అధిక రేట్లకు అమ్ముతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని తహసిల్దార్ తెలిపారు. ప్రతి వారము ఎరువుల దుకాణంలను తనిఖీ నిర్వహిస్తామని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే ఆ దుకాణాన్ని లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, దువ్వూరు వీఆర్వో మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# వినాయక చవితి వేడుకలపై కర్నూలు పోలీసుల మార్గదర్శకాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రానున్న వినాయక చవితి వేడుకల సందఠరేగా వినాయక విగ్రహాల ఏర్పాటుపై కర్నూలు పోలీసులు స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేశారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో 3వ పట్టణ సీఐ గార్ల ఆధ్వర్యంలో ఈ నిర?యం తీసుకున్నారు.వినాయక మండపాల నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవచ్చని, అయితే విలువైన వస్తువులను, డీజేలను ఉపయోగించరాదని పోలీసులు సూచించారు. మండపాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించరాదని, విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గాల్లో మాత్రమే ఊరేగింపులు జరపాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ మార్గదర్శకాలను పాటించి అందరూ సహకరించాలని కోరారు.

# బసలదొడ్డి గ్రామ రైతు సేవా కేంద్రంలో ఎమ్మార్వో తనిఖీలు..!

### - రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచన...



**( పల్లె వెలుగు న్యూస్ ) ప్రతినిధి/ పెద్దకడుబూరు మండలం ఆగస్టు 23 :-** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని మండల ఎమ్మార్వో గీత ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి సుచరిత, ఆర్ఐ జెర్మియా ఆకస్మికంగా తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు, రైతులకు పంపిణీ చేసిన ఎరువుల రికార్డులు, అన్ని కార్యాలయం సిబ్బంది యొక్క హాజరు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. బసలదొడ్డిలోని రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ జితేంద్రకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ప్రతి రైతుకు కూడా రైతు సేవా కేంద్రం ద్వారా సేవలు ఉపయోగపడాలని, ఎప్పటికప్పుడు రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు... ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయులుగా ఎన్నికైన దంపతులు.





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన పగడాల శ్రీనివాసులు, లక్ష్మీ కళా దంపతులు ఉపాధ్యాయులుగా ఎన్నికైనారు. పగడాల శ్రీనివాసులు అల్లినగరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తునే గాజులపల్లెలో ఇన్చార్జిగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ వ ృత్తిపై మక్కువతో డీఎస్సీ పరీక్షలు రాశారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఇద్దరు దంపతులు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైనారు. వీరి ఎంపిక పట్ల తల్లిదండ్రులు, నాయకులు, గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్ జి యం ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్య

### మృతి పై పలు అనుమానాలు ఉన్నాయన్న తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు



**పాణ్యం, ఆగస్టు 23, పల్లె వెలుగు:** మండలంలోని నెరవాడ మెట్ట సమీపంలో గల ఆర్ జి యం ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్ గదిలో భాను ప్రకాష్ అనే విద్యార్థి ఫ్యాన్ కు ఉరి వేసుకున్న సంఘటన సంచలనంగా మారింది. కొడుకు మ ృతి పై పలు అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు,బంధువులు,విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. వివరాలలోకి వెళితే కడప జిల్లా పులివెందుల లింగాల మండలం తాటిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రాంభూపాల్ సరస్వతి లకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు భాను ప్రకాష్ ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఎప్పటిలాగానే హాస్టల్లో తోటి స్నేహితులు హాస్టల్ నుండి క్లాసులకు వెళ్లడం జరిగింది. హాస్టల్ గదిలో టవల్తో ఫ్యానుకు ఉరి వేసుకుని విగత జీవిగా పడిన భాను ప్రకాష్ ను గమనించిన స్నేహితులు కళాశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటన దగ్గర్లోనే శాంతిరాం హాస్పిటల్ కి భాను ప్రకాష్ ను చేర్చడంతో వైద్యులు మ ృతి చెందారని తెలిపారు. భాను ప్రకాష్ కు ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్ లో చేర్పించామని కళాశాల సిబ్బంది తెలపడంతో తల్లిదండ్రులు కాలేజీ వద్దకు చేరుకున్నారు. విద్యార్థి ఆత్మహత్య సంఘటనపై నంద్యాల అడిషనల్ ఎస్పీ జావలి,పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి హాస్టల్ గదిని పరిశీలించి, గదిలో తోటి స్నేహితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.కానీ విద్యార్థి మ ృతికి అసలు కారణాలు అంతుపట్టని ప్రశ్నగా మారిందని తల్లిదండ్రులు,బంధువులు చర్చించుకుంటున్నారు.నా కొడుకు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని,కళాశాల హాస్టల్ లో ఏమైందో అర్థం కాని ప్రశ్నగా మారిందని,విద్యార్థి తల్లిదండ్రులు రాంభూపాల్,సరస్వతి ఆరోపిస్తున్నారు.నా కుమారుడు మ ృతికి కళాశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి మ ృతికి కారణాలు తెలపాలని, తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు రవీంద్ర డిమాండ్ చేస్తున్నారు.

పల్లె వెలుగు
ఆదివారం 24-08 -2025

# విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలి :ఎమ్మెల్యే జీఎస్ఆర్






**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి మన జిల్లాకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.ఎప్రభుత్వం విద్యాతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యన్త ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు.క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానం వరకు జాతీయ క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెండా ఊపి రన్ ప్రారంభించి క్రీడా జ్యోతి తో రన్ ప్రారంభించారు. ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడల ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రముఖులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శిరివెళ్ళలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## మండల జనసేన పార్టీ నాయకులకు పెసరాయ్ చాంద్ బాషా:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు–** స్థానిక మండల– పరిధిలో– శనివారం– పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్, సర్పంచ్ లక్కకుల సాలమ్మ ఆధ్వర్యంలో జరిగిన స్వఛ్ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ విష? చరణ్,మరియు డిపిఓ లలిత భాయ్ ,మండల అధికారులు, ఇంచార్జి ఎంపీ డీవో శ్రీనివాస శర్మ , ఎమ్మార్వో –జయశ్రీ, సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు కూటమి నాయకులు, మండల జనసేన పార్టీ నాయకులు పెసరాయ్ చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా . మండల జనసేన పార్టీ నాయకులు పెసరాయ్ చాంద్ భాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టడానికి వీలవుతుందనిఅన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలు జరుపుకోవాలి

## డీజే లు,అశ్లీ నృత్యాలు, ఆర్కెస్ట్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## అవాంఛనీయ సంఘటనలకు పూర్తి బాధ్యత కమిటీలదే

## - దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్



**దువ్వూరు ఆగష్టు 23 పల్లె వెలుగు** శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా వినాయక పండుగ ను,నిమజ్జనాన్ని జరుపుకోవాలని వినాయక ఉత్సవ కమిటీలకు దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్ సూచించారు.శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను కుల మతాలకు అతీతంగా శాంతి భద్రతల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. వినాయక విగ్రహాలను పెట్టడానికి ఎలాంటి రుసుములు చెల్లించవలసిన అవసరం లేదన్నారు.విగ్రహాల వద్ద విగ్రహాల శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు.విగ్రహాల వద్ద గాని నిమజ్జనం వద్ద గాని అకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. విగ్రహాల అనుమతికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు పోలీసులు వచ్చి విగ్రహ ఏర్పాటు,ప్రదేశాలను పరిశీలించి కమిటీతో మాట్లాడి అనుమతిస్తారని చెప్పారు. విగ్రహ ఏర్పాటులో నిమజ్జనంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కమిటీ వారే బాధ్యత వహించాలన్నారు.పండగ మొదలుకొని నిమజ్జనం పూర్తి అయ్యేవరకు కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని చెప్పారు.అలాగే మద్యం సేవించి ఊరేగింపు వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ మెంబెర్స్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో మోనో పురుగుల మందు**

**ఆనీటిని త్రాగి విద్యార్థులు అస్వస్థతకు గురి**

**ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య గొడవలే కారణం**

**పురుగుల మందు కలుపుతుంటే చూసిన విద్యార్థులను విషయం బయటికి చెబితే బెదిరించిన ఉపాధ్యాయుడు**

**ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు తాను ఆసుపత్రిలో చేరిక**

**పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు,సూర్య ప్రకాష్,వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్**

**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుక్రవారం కలుషిత మంచినీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాలను వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురయ్యామని తెలిపారు.ఉపాధ్యాయులు తమను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల సైన్స్ టీచర్ రాజేందర్ మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నాడని తెలిపారు.సంబంధిత ఉపాధ్యాయులను, వంట మనిషిని సస్పెండ్ చేయడంతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు సత్యనారాయణ రావు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన పేద కుటుంబాల విద్యార్థులను తల్లితండ్రులు చదివించుకోవాలన్న ఉద్దేశ్యంతో వసతి గృహాల్లో ఉంచుతున్నారని, పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.మొగుల్లపల్లి మండలంలోని కొరికిషాల కెజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎస్వో కు పడక విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు.ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విభేదాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి హాస్టల్ ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేసి విద్యార్థులతో ముకాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు . 24 గంటలు నిరంతరాయ వైద్య సేవలు అందించాలని, వైద్యుల పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.





# యూరియా లేక రైతుల ఇబ్బందులు

## రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి



**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం(ము) మండలంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ఘనపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు యూరియా అందించలేని దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామని అన్నారు.కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచల రవీందర్, నాయకులు బైరగాని కుమారస్వామి, గంజి జన్నయ్య ,ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య,యూత్ నాయకులు గాజర్ల చింటూగౌడ్ ,వాజిద్, తదితరులు ఉన్నారు.

# యుఆర్ఎస్ పాఠశాల టీచర్లపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

## ఘటనకు కారణమైన ఉపాధ్యాయులను అరెస్టు చేసి, కఠినమైన శిక్షలు విధించాలి



**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి యుఆర్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి టీచర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు యుఆర్ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అక్కడున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యుఆర్ఎస్ టీచర్లు ఐక్యత లేకపోవడం వల్లనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా టీచర్లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కక్ష సాధింపు చర్య కోసమే తాగేది మంచినీళ్లలో విషపూరిత రసాయనాలు కలపడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని బాధ్యుడిపై చట్టరీత్యా శిక్షించాలని కోరారు. మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా యుఆర్ఎస్ పాఠశాల టీచర్లు అందరిని తొలగించాలని కోరారు. అస్వస్థకు గురైన 11 మంది విద్యార్థులను కార్పొరేట్ వైద్యం అందించాలని కోరారు. యుఆర్ఎస్ పాఠశాలకు వారానికి ఒకసారి అధికారులు పర్యవేక్షించాలని విద్యార్థులకు ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. యుఆర్ఎస్ టీచర్లపై చర్యలు తీసుకోకపోతే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని జోసెఫ్ హెచ్చరించారు.

**వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణపతి నవరాత్రుల ఉత్సవాల కమిటీ సభ్యులకు సూచనలు తెలియజేసిన మొగుళ్ళపల్లి ఎస్సై బి, అశోక్**

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 23** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో వినాయక ప్రతిష్ట అలాగే మండపాలను నిర్వహించే కమిటీ సభ్యులను మొగుళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ నందు అందరిని ఆహ్వానించి వారికి ఎస్ఐ బి అశోక్ పలు సూచనలు తెలియజేసినారు వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి క్రింది విధంగా వివరించి సూచనలు ఇచ్చారు.గణేష్ విగ్రహాలను ప్రతిష్టించుటకు పోలీసు వారు ఇచ్చిన లింక్ నందు లాగిన్ అయ్యి ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలి మండపాల వద్ద అనుమతించిన పరిమితిలోనే లౌడ్ స్పీకర్ల సౌండ్ ఉంచాలి. రాత్రి 10 గంటల తర్వాత బిగ్గరగా సాంగ్స్ ప్లే చేయరాదు.చట్టుపక్కల వారికిఎలాంటి అసౌకర్య%శీ % కలిగించరాదు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి పర్మిషన్ తీసుకోవాలి.రహదారులను,రోడ్లను మూసివేసే విధంగా మండపాలను రోడ్లకు అడ్డంగా పెట్టరాదు మండపం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.మండపం వద్ద ప్రతిరోజు ఒక కమిటీ మెంబర్ రాత్రి సమయంలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి.భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలి. ట్రాఫిక్ నియమాలను పాటించాలి. పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.విగ్రహ ప్రతిష్ట, విసర్జన తేదీలను,సమయాలను ఖచ్చితంగా నిర?యించుకొని పోలీస్ వారికి తెలియజేయాలి.వేడుకలు సామరస్యపూర్వకంగా జరిగేలా చూడాలి. ఏ విధమైన వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద %ణజీ% లకు అనుమతి లేదు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటన జరిగినా వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలి మొగుళ్ళపల్లి ఎస్సై బి అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వినాయక మండపాల నిర్వాహకులుపాల్గొన్నారు



# ప్రజల సమస్యలపై పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ

## భూపాలపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 23** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలో మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు.

**ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ** "మొగుళ్ళపల్లి మండలం ప్రజలు చాలా కాలంగా రహదారులు, ఆరోగ్య సదుపాయాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, డిగ్రీ కాలేజీ సిబ్బంది లేమి వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఇటీవల తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలు ఎన్నుకున్న %మీరా% సత్యనారాయణ ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ, మొగుళ్ళపల్లి మండల అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కూడా అందించడం లో ఆయన పూర్తిగా విఫలమయ్యారు. రహదారులు, ఆరోగ్యం, విద్య, రైతుల సమస్యలు అన్నీ అలాగే వదిలేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిగా %మీరా% సత్యనారాయణ రావు తన బాధ్యతను నిర్వర్తించలేకపోయారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను పట్టించుకోకపోవడం ఆయన వైఫల్యం. చెందారు ఇకపై ప్రజలు ప్రజల కోసం పోరాటే రాజకీయ నాయకుడిని ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజలే ధైర్యంగా భావించి అలాంటి వ్యక్తిని ప్రజలు గెలిపించాలి



ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తున్న 6 గ్యారెంటీల గురించి కూడా ప్రజలకు పెద్దగా లాభం చేకూరడం లేదు. పెన్షన్లు, గృహాలు, ఉద్యోగ అవకాశాలు, ఉచిత ప్రయాణం వంటి వాగ్దానాలు పాక్షికంగానే అమలవుతున్నాయి. నిజంగా సహాయం కావాల్సిన అర్హులైన ప్రజలకు ప్రయోజనాలు అందడం లేదు. కేవలం ఓట్ల కోసం ఇచ్చిన హామీలే తప్ప, అమలు మాత్రం సగం కూడా జరగలేదు" అని ఆమె విమర్శించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, పర్ల పల్లి ఎంపిటిసి దొంగల రాజయ్య, మాజీ జెడ్పిటిసి కుమ్మరి సారయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కిరణ్, దళిత మోర్చ మాజీ జిల్లా అధ్యక్షుడు బండా రవీందర్, జిల్లా నాయకులు పోతుగంటి సాయిలు, వేముల రాజయ్య, పులి వెంకట్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, అరికంతపు కృషా?రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బల్గురు కిషన్ రావు రాస బిక్షపతి చిలుక మారి రాజేంద్ర ప్రసాద్ పులి పులి భాస్కర్ రెడ్డి వైకుంఠ రెడ్డి బండారి తిరుపతి కూస రత్నాకర్ మొగుళ్ళపల్లిబూత్ అధ్యక్షులు బోయిని కుమార్ బూత్ అధ్యక్షులు రేపాల శ్రీనివాస్ వెన్నంపల్లి శ్రీనివాస్ మధుకర్ ఊరుకొండ ఓదేలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లనిస్తాం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లనిస్తామని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొత్తం 90 మందికి మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పిచ్చిపచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. మా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దొంగే, దొంగ.. దొంగ.. అన్న చందంగా ఉందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# విబేధాలు కారణంగా విద్యార్థులను ఇబ్బంది పేడితే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ఆగస్ట్ 23 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థుల సంక్షేమంలో సిబ్బంది సమన్వయం, విబేధాలు కారణంగా విద్యార్థుల ఇబ్బంది పేడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి సంక్షేమ వసతి గృహాలలో ఆహారం, తాగునీటి నాణ్యత, సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై క్లస్టర్ అధికారులు, హాస్టల్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కెజిబివి సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లతో వీడియో కానొరేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్. మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి నాణ్యమైన భోజనం, విద్యను అందిస్తుంటే కొంత మంది ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయ లోపం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముందు హెచ్చరికలు ఉండవని, సస్పెండ్ చేయడమే ఉంటుందని, నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలో నూతన ఆహార మెనూను సైతం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. వసతి గృహాల్లో ఆహారం, సౌకర్యాలు కల్పన పర్యవేక్షణకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, సోమవారం నుండి క్లస్టర్, పోలీస్ అధికారులు ప్రతి హాస్టల్ తనిఖీ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని విధుల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లి తండ్రులకు దూరంగా హాస్టళ్లలో



ఉంటూ విద్యార్థులు చదువుకుంటున్నారని వారిని మంచిగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పర్యవేక్షణకు నియమించిన క్లస్టర్, ప్రత్యేక, పోలీసు అధికారులు సంయుక్తంగా ప్రతి సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన, వంటగది, సామాన్లు భద్రపరచు స్టోర్ రూము, కూరగాయలు, పాలు, ఇతర సామాగ్రిని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకోవాలని ఏదేని సమస్య ఉంటే ఉపాధ్యాయులతో మాట్లాడి సమన్వయ లోపాలను గుర్తించాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజనం పరిశీలించాలనీ మండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు పడే అర్బన్ రెసిడెన్షియల్, కెజిబివి కొరికిషాల ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. ఈ వీడియో కానారేన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, డిఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, అన్ని సంక్షేమ హాస్టళ్ల ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల సంక్షేమ శాఖల అధికారులు, కో ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, ఎస్వోలు, వార్డెన్లు పాల్గొన్నారు.

# కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో భక్తుల కష్టాలను తీర్చి, కోరిన వరాలను ప్రసాదించే కొంగు బంగారంగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శనివారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర నారాయణ రావు పరిశీలించారు. ఆలయ గరగేడితో పాటు ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సదరు గుత్తేదారు, కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. అన్ని పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పరామర్శ.. రేగొండ మండలంలోని గూడెపల్లి గ్రామానికి చెందిన సిరికొండ అమృతా రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే పరామర్శించారు. వారి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# బ్లేడ్లు మింగిన ఆటోడ్రైవర్.. ఆపరేషన్ లేకుండా బయటకు తీసిన 'గాంధీ' వైద్యులు

## కుటుంబ కలహాలతో 8 షేవింగ్ బ్లేడ్లు మింగిన ఆటో డ్రైవర్
## గాంధీ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు
## ఆపరేషన్ లేకుండానే చికిత్స చేయాలని వైద్యుల నిర?యం
## ప్రత్యేక వైద్య ప్రక్రియతో మలం ద్వారా బయటకు వచ్చిన 16 బ్లేడ్ ముక్కలు
## మూడు రోజుల చికిత్సతో పూర్తిగా కోలుకున్న బాధితుడు
## విజయవంతంగా చికిత్స పూర్తి చేసి డిశ్చార్జ్ చేసిన వైద్యులు

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వైద్యులు అరుదైన ఘనత సాధించారు. కుటుంబ కలహాల కారణంగా క్షణికావేశంలో 8 షేవింగ్ బ్లేడ్లను ముక్కలు చేసి మింగేసిన ఓ వ్యక్తికి ఎలాంటి శస్త్రచికిత్స చేయకుండానే వైద్యులు తొలగించారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసులో వైద్యులు తమ నైపుణ్యంతో మూడు రోజుల్లోనే కడుపులోని 16 పదునైన బ్లేడ్ ముక్కలను సురక్షితంగా బయటకు రప్పించారు.

మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ ఖాజా (37)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 16న కుటుంబంలో జరిగిన గొడవతో ఆవేశానికి లోనైన ఖాజా 8 షేవింగ్ బ్లేడ్లను రెండేసి ముక్కలుగా చేసి మింగేశాడు. కాసేపటికే కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో తాను బతకనంటూ ఏడవటం





మొదలుపెట్టాడు. భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. జనరల్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ సునీల్ కుమార్ నేతృత్వంలోని వైద్య బృందం వెంటనే స్పందించి ఎక్స్‌రే, సీటీ స్కాన్ తీసింది. ఖాజా పొట్టలో బ్లేడ్ ముక్కలు ఉన్నట్టు నిర్ధారించుకున్నారు. తొలుత ఎండోస్కోపీ ద్వారా వాటిని తీయాలని భావించినా, ఆ ప్రక్రియలో అన్నవాహిక, ఇతర అవయవాలకు గాయాలై రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందని గుర్తించారు. దీంతో శస్త్రచికిత్స లేకుండానే, ప్రత్యామ్నాయ మార్గంలో చికిత్స అందించాలని నిర?యించారు. వైద్యులు 'ప్రోటాన్ పంప్' అనే ప్రత్యేక వైద్య ప్రక్రియను ఎంచుకున్నారు. ఖాజాకు ఆహారం, నీరు పూర్తిగా నిలిపివేసి, ఇంట్రావీనస్ (ఐవీ) ద్వారా ద్రవాలను ఎక్కించారు. ఈ విధానం ద్వారా బ్లేడ్ ముక్కలు నెమ్మదిగా కదులుతూ మల విసర్జన ద్వారా బయటకు వచ్చేలా చేశారు. మూడు రోజుల పాటు సాగిన ఈ చికిత్సలో, బ్లేడ్ ముక్కలన్నీ పూర్తిగా బయటకు వచ్చేశాయి. అనంతరం మరోసారి ఎక్స్‌రే తీసి కడుపులో ఎలాంటి ముక్కలూ లేవని నిర్ధారించుకున్నాక వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడు పూర్తిగా కోలుకోవడంతో ఈ నెల 21న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశామని, ఆసుపత్రి అడిషనల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ నిన్న మీడియాకు వెల్లడించారు. అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉన్న రోగి ప్రాణాలను శస్త్రచికిత్స లేకుండా కాపాడిన గాంధీ వైద్యుల బృందాన్ని పలువురు అభినందించారు.

## శని అమావాస్య సందర్భంగా గ్రామదేవతలకు పూజలు



**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం చివరి రోజు శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్, తాంబత్తుల ప్రభాకర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్ దొంగతనానికి వెళ్లి బాలిక హత్య?

**హైదరాబాద్: పల్లెవెలుగు న్యూస్ఆగస్టు 23** తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన కూకట్ పల్లి, బాలిక హత్య కేసును శుక్రవారం సాయంత్రం పోలీసులు చేదించారు. బాలిక సహస్ర ఇంటి సమీపంలో ఉన్న బాలుడే ఆమెను హత్య చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించారు. కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పదో తరగతి చదువుతున్న బాలుడు సహస్రను దారుణంగా హత్య చేశాడు. ఇక ఈ కేసు విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాలుడు పక్కా పథకం ప్రకారమే బాలిక సహస్రను హత్య చేశాడని.. ఆ తర్వాత తన గురించి ఎవరికి తెలియకుండా.. ఎంతో తెలివిగా వ్యవహరించి తమనే బురిడీ కొట్టించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈకేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌లు కీలక వివరాలు వెల్లడించా రు. సీపీ అవినాష్, మీడియా సమావేశంలో మాట్లాడు తూ.. మృతురాలు ఇంట్లో ఉన్న బ్యాట్ దొంగతనం చేయడం కోసమే నిందితుడు వారి ఇంటికి వెళ్లాడని తెలిపారు. నిందితుడైన బాలుడు.. సహస్ర వాళ్ల ఇంట్లో కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ని తీసుకుని బయటకు వస్తుండగా.. అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న సహస్ర అతడిని చూసి దొంగా.. దొంగా అని అరిచిందని.. దీంతో కంగారుపడ్డ బాలు డు.. సహస్ర అరుపులు ఎవ రైనా వింటే వచ్చి తనను చూస్తారని భయపడి ఆమెను కిందకు తోశాడని తెలిపారు. ఆ వెంటనే తన దగ్గర ఉన్న కత్తితో సహస్రపై విచక్షణార హితంగా దాడి చేసి చంపేశాడని పోలీసులు వెల్లడించారు. ఆ తర్వాత నేరం కప్పిపుచ్చు కోవడానికి బాలుడు చాలా తెలివిగా వ్యవహరించాడని పోలీసులు తెలిపారు. హత్యకు వాడిన కత్తిని కడిగి దాచాడని.. అలానే తన టీ షర్ట్‌పై రక్తపు మరకలు పడ్డాయని.. తల్లిదండ్రులకు తెలియకుండా వాటిని కవర్ చేసుకుని ఇంట్లోకి వెళ్లి.. స్నానం చేసిన తర్వాత షర్ట్‌ని వాషింగ్ మెషిన్‌లో వేసినట్లు వెల్లడించారు. ఇక బాలుడి వద్ద దొరికిన లేటర్ ఇప్పుడు రాసింది కాదని.. ఎప్పుడో నెల క్రితం రాశాడని.. పోలీసులు తెలిపారు. విచారణ సందర్భంగా నిందితుడు పోలీసులను తప్పు దారి పట్టించాడని చెప్పుకొచ్చారు.

అయితే బాలుడు కేవలం బ్యాట్ దొంగతనం కోసమే బాలిక ఇంటికి వెళ్లాడని.. డబ్బులు దొంగతనం చేయలేదని పోలీసులు తెలిపారు. అలానే బాలుడు స్కూల్‌కి సరిగా వెళ్లేవాడు కాదని.. యూట్యూబ్, ఓటీటీల్లో క్రైమ్, థ్రిల్లర్ మూవీలు చూసి.. తనదైన లోకంలో ఉండే వాడని.. వాటి ప్రభావంతోనే దొంగతనానికి ప్లాన్ వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద కత్తి, లేఖ దొరికిందని తెలిపారు. అయితే బాలుడి తల్లి ముందుగానే దీని గురించి నిందితుడిని ప్రశ్నించిందని.. అప్పుడు నిందితుడు నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావని అన్నాడని నిందితుడి తల్లి తెలిపిందని పోలీసులు చెప్పుకొచ్చారు.



# కారులో మంటలు

**కల్వకుర్తి ఆగస్ట్ 23 పల్లె వెలుగు దినపత్రిక** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గేటు సమీపంలో శనివారం కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. పిట్ల సుధాకర్ తన బ్రీజా కారులో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో మంటలు చెలరేగగానే అప్రమత్తమైన సుధాకర్ బయటకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు నీటితో మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది.



# మహిళలకు డబుల్ బొనంజా.. పండక్కి ఒకటి కాదు రెండు చీరలు!

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పింది. రాబోతున్న పండుగలను ద ృష్టిలో పెట్టుకుని బతుకమ్మ పండుగ సందరరేగా ఈసారి మహిళలకు కానుక ఇవ్వడానికి రెడీ అవుతోంది.ప్రభుత్వం తరపున ఈసారి మహిళలకు రెండు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర?యించింది.

**బతుకమ్మకు మహిళలకు చీరల పంపిణీ** గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో ప్రతి బతుకమ్మ పండుగకు చీరలను మహిళలకు కానుకగా ఇచ్చేవారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో దసరా సందరరేగా మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి మహిళా పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేసింది. రేవంత్ ప్రభుత్వం పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా రెండు చీరలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది.

**సిరిసిల్ల నేతన్నలతో 65 లక్షల చీరల తయారీ** ఇప్పటికే సిరిసిల్ల నేతన్నలకు ఈ మేరకు ఆర్డర్లు జారీ చేసిన సర్కార్ మొత్తం 65 లక్షల చీరల తయారీని చేయిస్తోంది. సిరిసిల్లలోని నే ఏడాది పొడుగునా ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. ఈ హామీ అమలులో భాగంగా ప్రస్తుతం వీరికి ఇందిర మహిళా శక్తి పథకం కింద చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చింది. ఈ పథకం కోసం 318కోట్ల రూపాయలను కేటాయించి ఇందిరమ్మ చీరలను ఉత్పత్తి చేస్తుంది.

ఇందిర మహిళా శక్తి పథకంతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి తెలంగాణ సర్కార్ అందించే ఈ పథకం వల్ల సుమారు 6 వేల మంది కార్మికులు నెలకి 20వేల చొప్పున సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు దాదాపు 30 లక్షల చీరలను ఉత్పత్తి చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ఈ చీరలు ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారు. ఒకటి కాదు రెండు చీరలను సిద్ధం చేస్తున్న తెలంగాణా సర్కార్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అందించిన చీరలు నాసిరకం చీరలు గా ఉన్నాయని



ఆరోపణలు వచ్చిన క్రమంలో, ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేకుండా నాణ్యమైన బట్టతో చీరలను నేయిస్తున్నారు. ఈసారి బతుకమ్మ పండుగకు మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే ఈ చీరల ధర ఒక్కొక్కటి ఎనిమిది వందల రూపాయలు గా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే ఈ ప్రభుత్వం రెండు చీరలను ఇచ్చి బతుకమ్మ పండుగ కానుక ఇస్తుందని చెబుతున్నారు.

## సిఐటియు కమిటీ నివేదిక ప్రకారం నాయకులని ఎన్నుకోవడం జరిగింది



**రంగారెడ్డి రాజేంద్రనగర్ (పల్లె వెలుగు ప్రతినిధి):** రాజేంద్రనగర్ మండల పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘాల మహాసభలు బుద్వేల్,శివరాంపల్లి యూనియన్లు బచ్చలకూర స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ డబ్ల్యూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రావు హాజరయ్యి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని బిల్డింగ్ రంగంలో పనిచేసే కార్మికులు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలని చెప్పి అలాగే కార్మికుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ మహాసభ సందరరేగా బుద్వేల్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా శ్రీపాల్ రెడ్డి, కార్యదర్శి జూట్యూర్ మన్యం, కోశాధికారి కప్పేట రాజు, ఉపాధ్యక్షులు యాదయ్య, రంగస్వామి,చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిలు నర్సింగ్, ఈరపోగు స్వామి, వినయ్ కుమార్, మహిళ ఉపాధ్యక్షురాలు కవిత, కప్పెట రాధ లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే శివరాంపల్లి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా పి శ్రీనివాసు, కార్యదర్శిగా రెక్యా నాయక్, కోశాధికారిగా కుక్కల శంకర్, ఉపాధ్యక్షులుగా రామేశ్వరం అరవింద్, ఆకుల యాదయ్య, వేముల సత్యం, నేనావతు తిరుపతి, సహాయ కార్యదర్శిలుగా కల్కివాయి ప్రభాకర్, బానోతు శంకర్, ఆకుల చంద్రకళ, కావలి అమ ృత, లను ఎన్నుకోవడం జరిగింది. మరొక మహాసభ వట్టేపల్లి, ఉడెంగడ్డ లో వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సబానంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రామ్ గౌడ్ బాబు,కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు సతీష్,కోశాధికారి చాంద్ పాషా, గౌరవ అధ్యక్షులు అక్రమ్, రహీములను ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, బుగ్గయ్య, గడ్డి యాదయ్య, తిమ్మప్ప గోనెల బాలస్వామి జయేందర్ సావిత్రమ్మ ఆంజనేయులు మొదలగు కార్మికులు పాల్గొన్నారు

# అమ ృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 23, పల్లె వెలుగు** ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమ ృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమ ృత్ 2.0 పనులను తహసిల్దార్ క ృష?, మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమ ృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ క ృష? లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ స్టూడెంట్స్ ను పరామర్శించిన గ్రంథాలయ చైర్మన్..



**భూపాలపల్లి ఆగస్టు 23 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హాస్టల్ విద్యార్థులను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు పరామర్శించారు. భూపాలపల్లి అర్బన్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ లో త్రాగునీటిలో ఓ ఉపాధ్యాయుడు పురుగుల మందు కలుపగా 11మంది స్టూడెంట్స్ అస్వస్థతకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు విద్యార్థులను పరామర్శించి, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఇటీవలే కురిసిన వడగళ్ళ భారీ వర్షనికి నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలి.





## ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి.

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 ( పల్లె వెలుగు)న్యూస్** ఈరోజు మంగపేట మండలం మల్లూర్ మెయిన్ రోడ్డు దగ్గర రైతులకు అండగా ధర్నా కార్యక్రమంలోలక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం అందించలేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం, వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలి,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది, బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును రాజుల తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హరిగోశ పెడుతుందని అన్నారు,రైతులకు 24గంటల కరెంట్ అందించాలి,రైతులు రాత్రిపూట పొలాల్లో పడుకునే దుస్థితి నుండి కాపాడాలి, రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా చూడాలి యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వానికి కన పడడం లేదా అని లక్ష్మణ్ బాబు అన్నారు, ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందానాయక్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు,తుమ్మ మల్లారెడ్డి, తాటి క ృష?,భూక్యా జంపన్న, పి ఎ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, కునురు అశోక్ ,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య , కూర్బన్, యడ్లపల్లి నర్సింహారావు బుట్టో,చిలకమర్రి రాజేందర్, గాదె శ్రీనివాస్ చారి,మండల యూత్ అధ్యక్షులు గుమ్మలా వీరాస్వామి, పిఏసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, దేపాక శ్రీరామ్, కన్నబోయిన రాజు యాదవ్, వావిలాల పోశయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, పర్వతాలు ఎల్లయ్య, బాసాని శేఖర్, పాల్గొనడం జరిగింది

## నవభారత సాక్షరత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలి.

## జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య.




**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 23, పల్లె వెలుగు** జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో విజయవంతం చేసే విధంగా మండల విద్యాధికారులు సమన్వయంతో క ృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డి.ఆర్.పి.లు జనార్దన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 23, పల్లె వెలుగు** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో నిమగ్నమవడానికి మంచిర్యాల వస్తున్న సందర్భంగా వారు పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోవిశ్వనాథ ఆలయంలో వెంకటేశ్వర స్వామి వారికి వాసవి మాత అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శివాలయంలో అభిషేకం నిర్వహించి దేవుని ఆశీస్సులు ఎమ్మెల్యే పై ఎల్లవేళలా ఉండాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి లు మాట్లాడుతూ...గత 30 ఏళు ్లగా అభివ ృద్ధికి నోచుకోని మంచిర్యాల నియోజకవర్గాన్ని కేవలం సంవత్సర కాలంలోనే రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచారన్నారు. విద్య వైద్య రంగాన్ని ఎంతో అభివ ృద్ధి చేసారన్నారు. మంచిర్యాల ప్రజలు ఎన్నడూ చూడని విదంగా మంచిర్యాలకు తలమానికంగా సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం జరుగుతుందన్నారు. ముందుచూపు ఉన్న నాయకుడు ప్రేమ్ సాగర్ రావు సేవలు మంచిర్యాల అభివ ృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి దోహద పడుతుందన్నారు. వారు వారి కుటుంబ సభ్యులు పూర్తి ఆయురారోగ్యలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మామిడిశెట్టి వసుందర , రామగిరి బానేష్ , వేములపల్లి సంజీవ్ , మాదంశెట్టి సత్యనారాయణ , జోగుల సదానందం , బొలిశెట్టి కిషన్ , మజీద్ , గాండ్ల సత్తమ్మ , చింతకింది మల్లయ్య, దోమల రమేష్, నాయకులు ఒడ్డే రాజమౌళి, పెంట రజిత, అర్కల హేమలత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వొన్నోజుల శ్రీనివాస్, సురం సతీష్, రమేష్ నాయక్%శ్రీ% నాయకులు డొంతుల ముకేశ్, చిలువేరీ శ్రీనివాస్, నాగేశ్వర్, పురేళ్ల పోచమల్లు, తూముల ప్రభాకర్, గట్టు స్వామి, బొల్లం భీమయ్య, రమణ రావు, సింగతి మురళి, రమణ రావు, షేర్ పవన్, అది సంజీవ్, కొత్తపల్లి రమేష్, పురేళ్ల రాజన్న, వంగల రమేష్, శ్రీరాముల తిరుపతి, కనక మల్లేష్, సోనూ, బేకరీ ప్రభాకర్, అనిల్ కుమార్, మహేష్, వెంకట్ సాయి, గాండ్ల అజయ్, అశోక్ తేజ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార



## ఆదాయపు పన్ను చట్టం-2025ను ఆమోదించిన రాష్ట్రపతి..!!

## వచ్చే ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి




**ఢిల్లీ:** ఆదాయపు పన్ను చట్టం-2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఆదాయపు పన్ను చట్టం-1961ని ఇది భర్తీ చేయనుంది. ఆదాయపు పన్ను చట్టం-2025 వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే, 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఇది పన్ను చట్టాలను మరింత సులభతరం చేయనుంది. 'ఆదాయపు పన్ను చట్టం-2025 రాష్ట్రపతి ఆమోదం పొందింది. సరళమైన, పారదర్శకమైన, అనుకూలమైన ప్రత్యక్ష పన్ను విధానాన్ని ఇది తీసుకురానుంది' అని ఆదాయపు పన్ను విభాగం 'ఎక్స్' వేదికగా తెలిపింది. ఆదాయపు పన్ను-2025 బిల్లును ఈ నెల 12న పార్లమెంటు ఆమోదించింది. సంక్లిష్టమైన పన్ను చట్టాలను సులభంగా అర్థం చేసుకునేందుకు సరళమైన భాషలో దీన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. అనవసర నిబంధనలనూ తొలగించింది. 1961 నాటి చట్టంలోని 819 సెక్షన్ల సంఖ్యను 536కు, 47 అధ్యాయాలను 23కు తగ్గించింది. పదాల సంఖ్యా 5.12 లక్షల నుంచి 2.6 లక్షలకు తగ్గింది. స్పష్టత పెంచేందుకు కొత్తగా 39 పట్టికలు, 40 సూత్రాలూ ఇందులో ఉన్నాయి.

# నంద్యాల ఆర్జీఎం కొలేజీలో బీటెక్ సెకండియర్ విద్యార్థి భాను ప్రకాష్ ఆత్మహత్య

## హాస్టల్ లో ఊరేసుకొని ఆత్మ హత్య చేసుకున్న విద్యార్థి భాను ప్రకాష్

**నంద్యాల . ఆగస్ట్ 23 . ( పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా పాణ్యం మండలం వద్ద ఉన్న ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బి టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బాను ప్రకాష్ (19) ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఉదయం విద్యార్థులు క్లాస్ కు వెళ్లిన తరువాత విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలుస్తుంది..భాను ప్రకాష్ స్వస్థలము.కడప జిల్లా, పులివెందుల దగ్గర తాటిరెడ్డిపల్లి గ్రామంగా తెలుస్తుంది. విద్యార్థి ఎందుకు ఆత్మ హత్య చేసుకున్నాడనే కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.విద్యార్థి ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రదానంగా రెండు కారణాలు వినిపిస్తున్నాయి.కళాశాల యాజమాన్యం ఫీజు కట్టాలని ఒత్తిడి చేయగా అవమానం గా ఫిల్ అయి ఆత్మ హత్య చేసుకున్నాడని ఒక వాదన ఉండగా.. ఆన్లైన్ గేమ్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడంతో ఏమి చేయాలో తెలియక ఆత్మ హత్య చేసున్నాడని, ఆరోగ్య సమస్యలు ఉన్నాయని నేను చనిపోతున్నట్లు తండ్రికి వాట్సాప్ లో మెసేజ్ పెట్టినట్లు పోలీసులు తెలిపారు. . ఆ లెటర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు..పోస్ట్ మార్టం నిమిత్తం విద్యార్థి మ ృత దేహాన్నినంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పాణ్యం పోలీసులు వెల్లడించారు.

**మా అబ్బాయిని కళాశాల యాజమాన్యమే చంపింది..** మా అబ్బాయిని కళాశాల యాజమాన్యమే చంపిందని విద్యార్థి బాను ప్రకాష్ తల్లి ఆరోపించింది.. ఇంతమంది సిబ్బంది ఉన్నా మా కొడుకు ఎలా చనిపోయాడని విలపించింది.. ఆర్జీఎం కాలేజీని మూసివేయాలని, తన కొడుకు చనిపోయిన విషయం కూడా మాకు తెలియజేప్పలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**కళాశాలను మూసివేయాలని డిమాండ్ చేసింది..**

**విద్యార్థి మ ృతిపై సీబీ ఐ చే విచారణ చేయించాలి..**

**విద్యార్థి సంఘాలు డిమాండు..** విద్యార్థి మ ృతికి కారణమైన ఆర్ జి ఎం కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తక్షణమే కళాశాలను మూసివేయాలని మన విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న భాను ప్రకాష్ ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకోవడం పై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి.. కళాశాల ముందు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. విద్యార్థుల ఆత్మహత్యలకు ఆర్ జి ఎం కళాశాల కేరఫ్ అడ్రస్ గా మారిందని ఇప్పటికైనా ఒక మంచి విద్యార్థులు ఆ కళాశాలలో ఆత్మహత్యలు చేసుకుంటున్నా.. అధికారులు పోలీసులు ప్రేక్షకు పాత్ర పోషిస్తున్నారని విధాత సంఘాల నాయకులు ఆరోపించారు.. లోకల్ గా విచారణ జరిపిస్తే మేం జరగదని కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు..



# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 23, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఈ మారయ్య ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన మంచిర్యాల డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంలో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ మీట్ లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సాంఘిక సంక్షేమ బాలుర (మంచిర్యాల) ముల్కాల పాఠశాల, కళాశాల కు చెందిన క్రీడాకారులు అండర్ 14 విభాగంలో 1). ఏ.నీరజ్ 9వ తరగతి(ట్రైయాతలాన్ %ూ)% లాంగ్ జంప్ రజతం పథకం, 60 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, హై జంప్ రజతం పథకం, 2). సాయి దినేష్ 9వ తరగతిట్రైయాతలాన్ (బి)లో60 మీటర్స్ పరుగు పందెంలో రజతం పథకం, లాంగ్ జంప్ రజితం పథకం, షార్ట్ పుట్ బ్యాక్ త్రో కాస్యం పథకం.16 సంవత్సరాల విభాగంలో, 3). కే .జస్వంత్ 60 మీటర్స్ పరువు పందెంలో బంగారు పథకం,600 మీటర్స్ పరుగు పందెంలో రజతం పథకం. 4). ఏ. అరుణ్ కుమార్ లాంగ్ జంప్ రజితం పథకం, 5). ఎస్ సుజిత్ లాంగ్ జంప్ కాస్యం పథకం .క్రీడాకారులు సాధించారని ప్రిన్సిపాల్ కుమ్మరి మోహన్ తెలిపారు. క్రీడాకారుల విజయాలను తెలుపుతూ క్రీడాకారులకు క్రీడల పట్ల కేంద్ర రాష్ట్ర స్థాయిలలో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని, ఉజ్వలమైన భవిష్యత్తుతో పాటు ఆయురారోగ్యాలతో ఉంటారని ఆశీస్సులు తెలిపారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్. వ్యాయామ ఉపాధ్యాయులు కుమ్మరి శ్రీకాంత్, ఉపాధ్యాయ బ ృందం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**ఉండిచీఫ్ బ్యూరో: ఆగస్టు 23, పల్లె వెలుగు** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రతను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. శనివారం ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో జరిగిన స్వరా?ంధ – స్వఛ్చారేధ్ర లో భాగంగా "వర్షాకాల పరిశుభ్రత" థీమ్ తో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ చెత్త తొలగింపు కార్యక్రమంలో స్వయంగా పాల్గొని గ్రీన్ అంబాసిడర్స్ కు ప్రోత్సాహం ఇచ్చారు. అనంతరం దోమల నిర్మూలనకు గ్రామంలోని డ్రైయిన్ లో ఆయిల్ బాల్స్ ను విడిచి పెట్టారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ తొలుత పాఠశాల విద్యార్థులతో కలిసి చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో స్వయంగా చేసి చూపించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వర్షాకాలం సీజన్లో వ్యాధులు బారిన పడకుండా ఎలా మనల్ని మనం కాపాడుకోవాలి అనే అంశాలను విశదీకరిస్తూ, నీటి ద్వారా వచ్చే వ్యాధులు, ఇతర కారకాలద్వారా వచ్చే వ్యాధులు వేర్వేరుగా ఉంటాయని, వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పరిశు భ్రతకు పాటించవలసిన అంశాలను, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పలు ప్రశ్నలను వేసి సమాధానాలను రాబట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. గ్రామాల పరిశుభ్రత, స్వఛతే స్వరా?ంధ్ర–స్వఛ్చారేధ్ర కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతీ నెల 3వ శనివారం స్వరా?ంధ్ర స్వఛ్చారేధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు క ృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని తీసుకోవడం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన నివారణా చర్యలపై ఈ నెల అంశంగా తీసుకొని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే అనారోగ్యాన్ని కొనితెచ్చుకున్నట్టే అన్నారు. అనారోగ్యం వల్ల డబ్బు, ఆరోగ్యం నష్టపోవడంతో పాటు, కుటుంబం మొత్తం ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుందన్నారు. వర్షాకాలంలో అపరిశుభ్రత కారణంగా దోమలు, ఈగలు చేరి వాటి కారణంగా మలేరియా, డెంగ్యూ, డయోరియా, జ్వరాలు, జలుబు, దగ్గు, చర్మ రోగాలు వంటివి వ్యాప్తి చెందుతాయన్నారు. విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు జంక్ ఫుడ్స్ ను, బయటి పదార్థాలను తినకూడదన్నారు. అమ్మ చేసిన ఆహార పదార్థాలనే తింటామని, అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తామని విద్యార్థులతో ముక్తకంఠంతో చెప్పించారు. వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రతతోపాటు సామాజిక పరిశుభ్రత కూడా చాలా అవసరమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీఒక్కరి బాధ్యతని చెప్పారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ చిత్తశు ద్ధితో క ృషి చేసి స్వచ్ఛగ్రామాలను రూపొందించాలని కలెక్టర్



పిలుపునిచ్చారు.చివరిగా స్వఛ్చారేధ్ర సాధనకు కలిసికట్టుగా క ృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామనాథరెడ్డి, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల హెచ్ఎం సిహెచ్.అక్బర్ చక్రవర్తి, భీమవరం డివిజనల్ అభివ ృద్ధి అధికారి వై.దోసి రెడ్డి, ఎంపీడీవో ఎన్ వి ఎస్ ఎస్ శ్రీనివాస్, తహసిల్దార్ కె.నాగార్జున, ఉండి డిప్యూటీ తహసిల్దార్ ఎం.రాంప్రసాద్ రాజు, గ్రామ సర్పంచ్ కె.సాంబశివరావు, ఎంఈఓలు బి.వినాయకుడు, బి.జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ టి.శ్రీనివాసరావు, డిఆర్పి ఎఫ్.టి కోఆర్డినేటర్ అడ్వర్డ్, ఎస్ఎంసి చైర్మన్ దేవిరెడ్డి శ్యామల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావిత గ్రామాల ఆరోగ్యానికి సింగరేణి అండ. వరుసగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఎస్టిపిపి.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 23, పల్లె వెలుగు** గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణకు సింగరేణి యాజమాన్యం పెద్దపీట వేస్తోంది. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల్లో వరుసగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.శనివారం జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామపంచాయతీ భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రధాన అతిథిగా హాజరైన ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ...."ప్లాంట్ పరిసర గ్రామాల ఆరోగ్య పరిస్థితులు అంచనా వేసేందుకు, వ్యాధులను ముందే గుర్తించి నివారణ చర్యలు చేపట్టేందుకు ఇలాంటి శిబిరాలు చాలా అవసరం. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ" వారు అన్నారు.గత వారం పెగడపల్లిలో కూడా ఇలాంటి శిబిరం నిర్వహించగా, గ్రామస్తులు విస్త ృతంగా లబ్ధి పొందారు. వరుసగా రెండు గ్రామాల్లో శిబిరాలు జరపడం ద్వారా సింగరేణి గ్రామీణ ఆరోగ్యంపై చూపుతున్న శ్రద్ధ స్పష్టమవుతోందనీ చిరంజీవి తెలిపారు.

**ఉచిత పరీక్షలు – మందుల పంపిణీ.** వైద్య బ ృందంలోని డా. రవీందర్ మాట్లాడుతూ... "ఈరోజు గంగిపల్లి ప్రజలు విస్త ృతంగా పాల్గొన్నారు. రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు వంటి వ్యాధులను గుర్తించి తగిన మందులను ఉచితంగా అందించాం" అని వివరించారు. కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, ఎస్వోటు ఈడి కే. వెంకటయ్య, ఎస్టిపిపి హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, గంగిపల్లి పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# వినాయక చవితిపండుగను ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించండి

## ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 23 పల్లె వెలుగు** వినాయక చవితి పండుగను శాంతియుతంగా, భద్రతా చర్యలతో నిర్వహించేందుకు ప్రజలకు, ఉత్సవ కమిటీలకు పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 27, 2025న జరగనున్న వినాయక చవితి సందర్భంగా మండపాలు / పందిళ్లు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు.అనుమతి ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా %ఒఒ.స్త్రుఅవంస్త్రబ్యొజ.అవ్% వెబ్సైట్లోకి వెళ్లి, తమ మొబైల్ నంబర్ ద్వారా ఓటిపి పొందిన తరువాత ఆన్లైన్లో అప్లికేషన్ సమర్పించాలి. పోలీసులు పరిశీలించిన తరువాత ఇచ్చిన క్యూఆర్ కోడ్ను డౌన్లోడ్ చేసుకుని మండపం వద్ద అతికించాలి. అలాగే సంబంధిత పోలీస్ స్టేషన్కు వివరాలు అందజేయాలి.తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు ప్రతి మండపం వద్ద కనీసం 2 ఇసుక/నీటి బిందెలు సిద్ధం ఉంచాలి. విలువైన ఆభరణాలు, వస్తువులు రాత్రివేళ మండపంలో ఉంచరాదు. విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండాలిబీ షార్ట్సర్క్యూట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలిపందిళ్లు/మండపాలు రహదారులపై ఏర్పాటు చేయరాదుబీ ట్రాఫిక్కు ఇబ్బంది కలిగించరాదుఊరేగింపుల సమయంలో మత, కుల భావోద్వేగాలను దెబ్బతీసే నినాదాలు చేయరాదనిఅసభ్య ప్రదర్శనలు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడరాదని డిజేసిస్టమ్స్ వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని.నిమజ్జనం సందర్భంగా వాహనాలు సక్రమ స్థితిలో ఉండాలి. డ్రైవర్కు లైసెన్స్ తప్పనిసరి.మైనర్లు, మద్యం సేవించిన వారు వాహనంలో ఉండరాదు. నీటిలో నిమజ్జనం సమయంలో ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు తప్పనిసరి. సంబంధిత శాఖలు వేదికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ముందుగానే సిద్ధం చేయాలి.నిమజ్జన దినాన అత్యవసర సేవలైన 108 అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలి.

**డీఎస్పీ సూచనలు** "వినాయక నవరాత్రులు ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరగాలని అందరూ సహకరించాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వండి" అని డియస్ పి కె. ప్రమోద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# వారం రోజులైనా లభ్యంకానీ బొగ్గుల శ్రీను ఆచూకీ



**వెంకటాపురం నూగూరు ఆగస్టు 23 ( పల్లె వెలుగు )** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన బొగ్గుల శ్రీను 49.సం. గత శనివారం నుండి అద ృశ్యమైనట్లు, కుటుంబ సభ్యులు వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈనెల 16వ తేదీన వెంకటాపురం శివారు శివాలయం సమీపంలోని, కంకలవాగు వంతెన వద్ద కనిపించినట్లు కొంతమంది, మత్స్యకారులు చూసినట్లు, ఆ నోట ఈ నోట పాకి చివరికి బంధువులకుతెలిసింది.దీంతో ప్రమాదవశాత్తు కంకలవాగు మంతెన పైనుండి వాగులో పడిపోయాడా అనే అనుమానంతో, బొగ్గుల శ్రీను కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయిం చారు. బొగ్గుల శీను బంధువులు, మత్యకారులు, కంకల వాగు ప్రవాహం,గోదావరిలో కలిసే వరకు, పాలెం మొత్త వరకు, ప్రవహించే వాగు కు ఇరువైపులా గాలించారు. 16వ తేదీన భారీ వర్షాల కారణంగా కంకల వాగు ఉధ ృతంగ ప్రవహించినట్లు,. మరుసటి రోజు, వాగు తగ్గిపోయి, భారీ వర్షాలతో మరుసటి రోజు వాగు ఉప్పొంగి ప్రవహించింది. ఒకవేళ ప్రమాదవశాత్తుబొగ్గుల శీనుకంకలవాగులోపడివుంటే,ఎక్కడైనా అతని ఆచూకీ లభ్యమవుతుందని, రెండు మూడు రోజులు వాగు, గోదావరి పాయలో గాలించారు. సజీవంగా గాని మ ృతదేహంగా గాని ఎక్కడ జాడ కనపడలేదు. దీంతో పాటు ఇటీవల గోదావరి వరదల కారణంగా కంకలవా గుండా గోదావరి వరద నీరు చొచ్చుకు వచ్చి నిండుకుండలా ప్రవహించింది. వెంకటాపురం మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో బజ్జీలు, బోండాలు ఇతర ఫాస్ట్ ఫుడ్ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్న బొగ్గుల శీను అందరితో కలివిడిగా ఉంటూ, చిరునవ్వుతో పలకరిస్తూ, మంచి మనిషిగా పేరుగాంచారు. బొగ్గుల శ్రీను అద ృశ్యమై వారం రోజులు కావస్తున్న ఆచూకీ తెలియక పోవడంతో, కుటుంబం కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. వారం రోజులైనా జాడ లేకపోవటంతో బొగ్గుల శీను మిస్సింగ్ కేసు మిస్టరీగా మారింది.

# ప్రజా నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి, మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.

**సిపిఐ పట్టణ కార్యదర్శి కామర దుర్గరాజు.**

**ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్.**



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 23, పల్లె వెలుగు** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి, అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భారతదేశం ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు కోల్పోయిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, ఏఐటీయూసీ బ్రాంచి జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ లు అన్నారు నేడు సురవరం సుధాకర్ రెడ్డి, చిత్రపటానికి మందమర్రి పార్టీ కార్యాలయం వద్ద, పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ, యూనియన్ నాయకులు బండారి రాజేశం, సివి రమణ రావు, సట్ల కొండయ్య, ఎండి రసూల్, జెట్టి మల్లయ్య, రాజేష్ యాదవ్, ప్రేమ్ లాల్, ఆంటోని దినేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు సరఫరా అయ్యే త్రాగు పరిశీలించి పరీక్షించాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**కలిదిండి/ఏలూరుచీఫ్ బ్యూరో, ఆగష్టు, 23 పల్లె వెలుగు**కలిదిండి జిల్లా పరిషత్ హైస్కూల్ లో శనివారం రక్షిత త్రాగునీటి విశ్లేషణ పరీక్షలను ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు నిర్వహించారు. స్వఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు కలిదిండి జిల్లా పరిషత్ హైస్కూల్ కి విచ్చేసిన జిల్లా కె. వెట్రిసెల్వి విద్యార్థినులతో కలిసి నీటి పరీక్షలను పరిశీలించారు. హైస్కూల్ కు సరఫరా అయ్యే త్రాగునీరు సురక్షితమా కాదా అన్నది పరీక్షలలో తేలుతుందని, నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉంటె అది త్రాగేందుకు అంత సురక్షితం కాదని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు విద్యార్థినులకు తెలియజేసారు. హైస్కూల్ కు సరఫరా అయ్యే త్రాగునీటిలో ఎటువంటి కాలుష్య కారకమైన హాని కరమైన బ్యాక్టీరియా, వైరస్లు, పరాన్నజీవులు మరియు వివిధ రసాయన మరియు పారిశ్రామిక కాలుష్యాలూ, ఫ్లోరైడ్ వంటివి లేవని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తెలియజేసారు. రక్షిత త్రాగునీటి వనరులలో నీటిని, పాఠశాలలకు సరఫరా అయ్యే త్రాగునీటిని ఎప్పటికప్పుడు పరిశీ లించి పరీక్షించాలని, కాలుష్య కారకాలు లేని త్రాగేందుకు అనువైన నీటిని మాత్రమే సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

# పరిసరాలు పరిశుభ్రత స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన



**మహానంది ఆగస్టు 23 పల్లె వెలుగు –** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.మహానంది గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత,స్వఛతేపై ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. చేతుల పరిశు భ్రతపై విద్యార్థులు,చిన్నారులు,మహిళలకు ఏఎన్ఎం అవగాహన కల్పించారు.మరియు మండలంలోని తిమ్మాపురం,అబ్బీపురం, మండలంలోని అన్ని గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు భాస్కర్,నాగజ్యోతి,తెలుగంగ 9వ బ్లాకు చైర్మన్ హరినాథ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దస్తగిరి,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# వేరుశనగ పొట్టు కు నిప్పు

**మహానంది ఆగస్టు 23 పల్లె వెలుగు :–** వేరుశెనగ పొట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు బొల్లవరం గ్రామానికి చెందిన తురగ వెంకటరాముడు శనివారం ఉదయం తెలిపారు.శు క్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. 40 పొట్టేళ్లు కొన్నానని వాటి గ్రాసం కోసం ఇతర ప్రాంతాల నుండి వేరుశెనగ పొట్టును 3 ట్రాక్టర్లు ద్వారా తరలించి తన ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక రేకుల షెడ్డులో నిల్వ చేసుకున్నట్లు తెలిపారు.శు క్రవారం అర్ధరాత్రి సమయంలో రేకుల షెడ్డు నుండి పొగ, మంటలు రావటాన్ని గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించానన్నారు.వారు వచ్చి మంటలను ఆర్పి వేసినట్లు తెలిపారు. దాదాపు లక్ష రూపాయలు విలువచేసే గ్రాసం కాలిపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న 40 పొట్టేళ్లకు గ్రాసం లేదని వాటిని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయి



## పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి పరిసరాల పరిశుభ్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దన్నపల్లి లో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడిక తీసిన రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

ఏలూరు/అగిరిపల్లి,చీఫ్ బ్యూరో ఆగష్టు, 23 పల్లె వెలుగు బీరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వఛ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వఛ్ఛాంధ్ర- స్వఛ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దనపల్లి పంచాయతీలో స్వఛ్ఛాంధ్ర కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడికను తొలగించారు. అనంతరం జిల్లాపరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారధి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తున్నదన్నారు. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు అందరూ స్వఛ్ఛాంధ్ర.. స్వఛ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వఛ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ చేపడుతున్నారని, మార్పు ఎప్పుడూ ఒక్క రోజుతో రాదని, ప్రభుత్వం చేపట్టిన స్వఛ్ఛాంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గతంలో తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిరణమన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రల గురించి కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. పెన్షన్లకు ఏటా 34 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్ లబ్ధిని పొందే అనర్హులను తొలగించడం కూడా ఆవశ్యకమన్నారు. రాష్ట్రంలో . 65 లక్షల మంది వివిధ్న ప్రతిభావంతులకు పెన్షన్లు అందిస్తున్నామని, సంబంధించి కొంతమంది దొంగ సర్టిఫికెట్లతో పొందుతున్నారని, వారిని గుర్తించేందుకు పరిశీలన కార్యక్రమం చేపట్టమన్నారు. రెండవసారి పరిశీలనకు ఇప్పటివరకు 5. 10 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా 4. 75 లక్షల మంది పరిశీలనకు హాజరయ్యారని, మిగిలినవారు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ హాజరుకావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తున్నదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం సంక్షేమానికి అధిక మొత్తం ఖర్చు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మీద నమ్మకంతో ఎంతో మంది పెట్టుబడిదారులు రాష్ట్రంలో లక్షల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారన్నారు.



వీటి ద్వారా రాష్ట్ర అభివృద్ధి పథంలో నిలవడమేకాక, రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. తమ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ విధమైన అభివృద్ధి జరిగిపోతే సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయవచ్చన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న క్వాంటం వాలీ ద్వారా రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు కల్పన జరుగుతున్నదన్నారు నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ నెల 3వ శనివారం స్వఛ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులను వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం కారణంగా కలిగే దుష్పరిణామాలను తెలియజేస్తున్నామన్నారు. బొద్దనపల్లి లోని పారిశుద్ధ్య కార్మికులు సీతారాంబాబు, పేరంటమ్మ లను మంత్రి దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి, తన స్వంత నగదు 7 వేల రూపాయలను బహుమతిగా అందించారు. వాటితో పాటు పండ్లను అందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేతుల పరిశుభ్రత విధానంను ప్రదర్శించారు. ముందుకు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబసభ్యులకు ప్రమాద భీమా సొమ్మును మంత్రి అందించారు. అనంతరం సభికులతో పారిశుద్ధ్య ప్రతిజ్ఞను మంత్రి చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ, స్థానిక ప్రముఖులు వేజు, పాల్గొన్నారు.

# వెంకటాపురం, వాజేడు మండలా ల నుండి ఛత్తీస్గడ్ కు ఎరువుల అక్రమ రవాణా.

## గుమ్మడిదొడ్డి వద్ద ఎరువుల లోడ్ తో వున్న మూడు బొలెరో వాహనాలు మాయం.



వెంకటాపురం నూగూరు( పల్లె వెలుగు ) ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల నుండి సరిహద్దులోని ఛత్తీస్గఢ్ కు యూరియా, ఫెర్టిలైజర్స్ బస్తాలు వాహనాల్లో అక్రమంగా సాయంత్రం తరలించకపోతుండటంతో, ఈ ప్రాంత రైతాంగానికి ఎరువుల కొరత ఏర్పడింది. ప్రభుత్వ ధరల కంటే బస్తాకురూ.200కు పైగా అదనంగా రేటు పెంచి సి.జి. వ్యాపారులకు స్థానిక డీలర్లు, ఎరువు లు విక్రయిస్తున్నారని, ఆరోపణ వెల్లువిస్తున్నాయ్. అందుకు తార్కాణంగా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి ఆయిల్ బంకు ప్రధాన రహదారి వద్ద పోలీసులు శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా మూడు బొలెరో వాహనాల్లో సుమారు 400 బస్తాల యూరియా, ఫెర్టిలైజర్స్ బస్తాలు లోడ్ లతో వెళ్తున్నట్లు తనిఖీ లో పట్టుబడినట్లు సమాచారం. అయితే వాహనాలను అక్కడే వదిలి డ్రైవర్లను వాజేడు పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం తరలించినట్లు సమాచారం. అయితే రాత్రిపూట ఎరువులతో ఉన్న మూడు బొలెరో వాహనాలు మాయమైనట్లు గుమ్మడిదొడ్డి గ్రామస్తులు, రైతులు చెప్పుకుంటున్నారు. ఒకపక్క యూరియా, కోసం ఆందోళనలు, ఉద్యమాలు చేస్తూ, రైతులు క్యూలు కడుతుండగా, మరో పక్క యూరియా, ఫెర్టిలైజర్స్ బస్తాలు అక్రమంగా ఛత్తీస్గఢ్ కు తరలిస్తూ, ఎరువులు, పురుగు మందుల డీలర్లు జేబులు నింపుకుంటున్నారు. తనిఖీ అధికారులు సైతం అవినీతిలో పాలుపంచుకుంటున్నట్లు పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. ఎరువులు డీలర్ వద్ద రైతు ఎరువుల బస్తాలు కొనుగోలు చేయాలంటే వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం, ఆధార్ కార్డుతో ఈపాస్, బయోమెట్రిక్ విధానంతో, ఎరువుల బస్తాలను ప్రభుత్వ ధరలకు, డీలర్లు విక్రయించాల్సి ఉంది. ఈ నిబంధనలను తుంగలో తొక్కి కొంతమంది డీలర్లు, దొంగ వ్యాపారాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆయా షాపులను తనిఖీలు నిర్వహించాల్సిన స్క్వాడ్ అధికారులు టీమ్ , నెలవారి, సీజనల్ మామూళ్ళు మాట్లాడుకొని దొడ్డి దారిన, ఈపాస్, బయోమెట్రిక్ విధానాన్ని తుంగలో తొక్కి సతీష్ గడ్ కు ఎరువులను, అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం. వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన, శివాలయం రోడ్ లో కొంతమంది ఎరువులు, పురుగు మందులు డీలర్లు, వాజేడు మండలంలో, కొంతమంది డీలర్లు చత్తీస్గడ్ కు వేలాది బస్తాల ఫెర్టిలైజర్స్, యూరియా అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎరువుల ధరల పట్టిక, నిల్వలు, షాపు ముందు ప్రదర్శించకుండా, నిబంధనలను పాటించకుండా, తనిఖీ అధికారులకు, మామూళ్ళు మాట్లాడుకొని, గిరిజన, గిరిజనేతర రైతాంగాన్ని దోపిడీ కీ పాల్పడుతున్నారని, విత్తనాలు, ఎరువులు, రైతులకు సక్రమంగా, నాణ్యమైనవి అందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన, మూడు శాఖల స్క్వాడ్, సీజనల్ మామూలు మత్తులో ఉందని, తూ.తూ మంత్రంగా అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఎల్లువెత్తుతున్నాయి. ఒక వెంకటాపురం మండలంలోని 30కి పైగా ఎరువులు పురుగుమందుల దుకాణాలు, అదే సంఖ్యలో కొంచెం అటు ఇటుగా ఎరువులు పురుగు మందు దుకాణాలు విత్తనాల డీలర్ల షాపులు ఉన్నాయి. తనిఖీలకు వచ్చేముందు, అధికారులు ముందుగానే డీలర్లకు సమాచారం ఇచ్చి, రికార్డులన్నీ ఉంచుకోండి తప్పులు సరిదిద్దుకొని ఉండండి, అని తెలియపరుస్తూ షాపులు తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలు తో కూడిన పత్రిక ప్రకటనలు జారీ చేస్తున్నారు ఆరోపణలు వెల్లి వెత్తుతున్నాయి. ఈ మేరకు పలు రైతు సంఘాలు, గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. గుమ్మడిదొడ్డి లో పట్టుబడిన ఎరువులతో ఉన్న బొలెరో వాహనాలు పట్టుకొని, వదిలేసిన వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ విచారణ జరిపించాలని, రైతులకు న్యాయం చేయాలని, రెండు మండలాల రైతాంగం పత్రిక ముఖంగా రైతులు ముక్తకంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

# స్వయం ఉపాధికి ఉజ్వల మార్గం..



వెలుగోడు, ఆగస్టు 23 (పల్లె వెలుగు) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర-స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వెలుగోడు గ్రామ పంచాయతీలో విశేష అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా చింతలకుంట కాలనీని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీ ప్రసాద్ సందర్శించారు . కాలనీవాసులతో సమావేశం నిర్వహించి, ఆధార్ కార్డు లేని వారికి నివాస ధ్రువీకరణ పత్రం , రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందించాలని హామీ ఇచ్చారు. మూడు లైన్ల స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడానికి ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్కు ఎస్టిమేట్ తయారు చేయబడింది . ఇల్లు లేని వారికి గృహాలు కోసం సర్వే చేశారు. 45 చెంచు కుటుంబాలకు పీఎం జనమన పథకం క్రింద గృహాల కోసం చర్యలు చేపట్టారు.స్వయం ఉపాధి పథకం 'బి' కింద అగర్బత్తి, బిస్కట్ తయారీ కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన సౌకర్యాలతో కలిపి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీ శివ ప్రసాద్, ప్రాజెక్టు మేనేజర్ నాయక్, వెలుగు ఎపిడిఓ నాయక్, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హీరా నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఉప మండల అభివృద్ధి అధికారి, గంధం మురారి. పంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర. సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు . వివిధ శాఖల మండల అధికారులు, పాల్గొన్నారు.

## దువ్వూరుమండల వాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా

### - దువ్వూరు నుంచి పొద్దుటూరుకు ఆర్టీసీ బస్సు

### - ఆకు పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

దువ్వూరు మండలం ఆగస్టు 23 పల్లె వెలుగు గత కొన్ని సంవత్సరాలుగా దువ్వూరు టౌన్ మరియు చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ప్రొద్దుటూరు వెళ్లేదానికి ఎటువంటి ఆర్టీసి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి విషయం తెలుసుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెంటనే రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి 24 గంటల వ్యవధిలోనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేయటం జరిగింది.అలాగే ఇవాళ ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి జెండా ఊపి బస్సును ప్రారంభించటం జరిగింది. ఆర్టీసీ బస్సులో ఉన్నటువంటి మహిళలతో ఉచిత ప్రయాణం పథకం అమలు గురించి అడగగా, మహిళలు అందరు తమ సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఈ పథకం అమలు చేయటం పట్ల తమ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ సందర్భంగా దువ్వూరు ప్రజలు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, ఆర్టీసీ అధికారులు,టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణ



# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర.







## గ్రామ గ్రామానికి సిసి రోడ్ల మంజూరు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 23 పల్లె వెలుగు మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని, అన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజులలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలంలో బందరుపల్లి ఎస్సీ కాలనీ ప్రాంతంలో అంతర్గత సిసి రోడ్డు (06 పర్క్స్)29 లక్షలతో, జాకారం ఎస్సీ ప్రాంతాలలో అంతర్గత సిసి రోడ్లు %డ% కాలువలు (11 పనులు) 58 లక్షల 50 వేలు, రూపాయలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ (గంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో కలిసి శంకుస్థాపన, ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల కొరకు 30 లక్షల విలువ గల కొత్త మినీ బస్సుప్రారంభోత్సవం చేశారు. మల్లం పల్లి మండలం లోని శ్రీనగర్ కొత్త గ్రామ పంచాయతీ భవనం శ్రీనగర్ 20 లక్షలు, శ్రీనగర్ లో సోక్ పిట్ 92 వేలు, మల్లం పల్లి ఎస్సీ ప్రాంతంలో, సి,సి రోడ్లు (12 పనులు) 61 లక్షలు, మహమ్మద్ గౌస్ పల్లి గ్రామం లో రోడ్లు %డ% ఎస్సీ ప్రాంతాలలో కాలువలు (14 పనులు) 60 లక్షల 50 వేలు, రూపాయలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు పనులను, శంకుస్థాపన, 10 లక్షల తో నిర్మించిన స్లాబ్ డ్రైనేజ్ కల్వర్టు, మల్లంపల్లిలో 15 లక్షల తో నిర్మించిన విలేజ్ హాట్ (వెజిటబుల్ మార్కెట్) మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్ల మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన కింద వద్దని తెలిపారు. ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతోజరుగుతున్నాయని తెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు మల్లంపల్లి గ్రామాన్ని జెడి మల్లంపల్లిగా మండలం గా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారంలోకి ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతోసన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

### దాసరపల్లి-ప్రొద్దుటూరు కు కూడా ఆర్టీసీ బస్సు నడుపుతాం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఆయా గ్రామాల మహిళల కృతజ్ఞతలు

దువ్వూరు ఆగస్టు 23: పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి స్త్రీ శక్తి పథకం ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. దీనిలో భాగంగా శనివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా దువ్వూరు ప్రొద్దుటూరు నూతన సర్వీసును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం దాసరపల్లి నీలాపురం మూడిండ్ల పల్లె రామ్ సాయి నగర్ గ్రామాల మహిళల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి దాసరి పల్లె- ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్సు నడుపుతామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బస్సు వలన ఆయా గ్రామాల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com